జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 60 విశాఖపట్నం ఆదివారం 22 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00

## రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన జగన్



అమరావతి, : ప్రపంచంలోని తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని అ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. అమ్మలగన్నయమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ అనుగ్రహం కోసం నవరాత్రుల్లో తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు తెలుగు ప్రజలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటు-ంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మ వారి దీవెనలు, ఆశీస్సులు ఉండాలని సీఎం జగన్మోహన రెడ్డి ఆకాంక్షించారు.

# ఎపిలో వైట్ స్టోన్ మాఫియా..

## ఇప్పటికే రూ.వెయ్యి కోట్లకు పైగా విలువైన తెల్లరాయి తరలింపు..



అమరావతి, : మైనింగ్ మాఫియా ఆగడాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నూతన విధానాలను తీసుకొస్తున్నా మరోవైపు మాఫియా అడ్డదారిలో విలువైన ఖనిజ సంపదను కొల్లగొడుతూనే ఉంది. నెల్లూరు, తిరుపతి జిల్లాల సరిహద్దులోని సైదాపురం మండలంలోని తెల్లరాయిపై కొంతమంది మాఫియా కన్ను పడింది. గడిచిన నాలుగు నెలలుగా ఇష్టానుసారంగా ఖనిజ సంపదను దోచుకుంటు న్నారు. తెల్లరాయితో పాటు అభ్రహం గనులను కూడా నిబంధనలకు విరుద్ధంగా త్రవ్వకాలు జరిపి నిత్యం వందలాది లారీల్లో టన్నుల కొద్ది ఖనిజ సంపదను రాష్ట్ర సరిహద్దులు దాటిం చేస్తున్నారు. అక్కడి నుండి వాటికి నకిలీ పత్రాలు సృష్టించి చైనా దేశానికి తరలించి సొమ్ము చేసుకుంటు న్నారు. గడిచిన నాలుగు నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న తెల్లరాయి దోపిడీలో ఇప్పటివరకు రూ.1000 కోట్లకు పైగా విలువైన ఖనిజ సంపదను మాఫియా దోచుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో లభించే తెల్లరాయికి చైనాలో మంచి డిమాండ్ ఉంది. దీంతో తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన కొంతమంది మైనింగ్ వ్యాపారులు మాఫియాతో చేతులు కలిపి రెవెన్యూ, అటవీ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలతో త్రవ్వకా లు జరిపి తెల్లరాయిని బయట కు తీస్తున్నారు. అక్కడే రాయికి గ్రేడింగ్ పట్టి లారీల్లో చెన్నైకు ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కొన్ని క్వారీలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అయితే తెల్లరాయికి సంబంధించి కొన్ని గ్రామాల్లో అసలు ఎటువంటి అనుమతులు లేకుండానే 24 గంటలు భారీ యంత్రాలతో త్రవ్వేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం, అక్రమ త్రవ్వకాలు, రవాణాకు సంబంధించి ఎటువంటి అనుమతులు లేకపోయినా కనీసం దాడులు చేసిన దాఖలాలు కూడా లేకపోవడం పలు సందేహాలకు దారి తీస్తుంది.

**రూ.1000 కోట్లకు పైగా..రాయి దోపిడీ**

తిరుపతి, నెల్లూరు జిల్లా సరిహద్దులోని వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని సైదాపురం మండలంలోని అనేక గ్రామాల్లో అభ్రహం, తెల్లరాయి గనులు ఉన్నాయి. తుమ్మల తలుపూరు, తిప్పారెడ్డిపల్లి, కలిచేడు, మలిచేడు, త్యాగనం, రామాపురం, జోగిపల్లి, రాజుపాలెం, మర్లపూడి తదితర గ్రామాల పరిధిలో నాణ్యమైన తెల్ల రాయి ఎక్కువగా లభిస్తుంది. దీంతో ఆయా ప్రాంతాలకు చెందిన మైనింగ్ వ్యాపారులు గత నాలుగు నెలలుగా సైదాపురంపై మకాం వేసి రూ.1000 కోట్లకు పైగా విలువైన తెల్లరాయిని సరిహద్దులు దాటించారు. ఈ ప్రాంతంలో లభించే తెల్లరాయి టన్ను రూ.10 వేలు నుంచి రూ.12 వేలు వరకు పలుకుతుంది. ఒక్కో లారీలో 30 నుంచి 40 టన్నుల వంతున రోజుకు వంద లారీల్లో నాలుగు వేల టన్నులకు పైగా విలువైన రాయిని చెన్నైకు ఎగుమతి చేస్తున్నారు. (మిగతా 2లో..)

# పోలీసు అమరవీరులకు నివాళులర్పించిన జగన్

**ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నందు ఘనం గా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**





విజయవాడ: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకునే రోజు. దేశ ప్రజలంతా కూడా మన పోలీసులను మనసులో సెల్యూట్ చేసేందుకు మనం ఇక్కడ సమావేశమయ్యాం. ప్రతి సంవత్సరం అక్టోబరు 21 వ తారీఖున పోలీసుల అమరవీరుల సంస్మరణదినోత్సవం దేశమంతా జరుపుకుంటుంది. కరణ్ సింగ్ స్ఫూర్తిగా...1959 అక్టోబరు 21 న చైనా సైనికులను ఎదురించి పోరాడిన ఎస్సై కరణ్‌సింగ్ ఆయన సహచరుల ధైర్యాన్ని, త్యాగాన్ని ఆమరవీరుల సంస్మరణ దినోత్సవంగా మన దేశం గత 64 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం గుర్తు చేసుకుంటూ ఉంటాం. గడిచిన సంవత్సర కాలంలో ఇలా దేశ వ్యాప్తంగా అమరులైన 188 పోలీసులు అందరికీ నా శ్రద్ధాంజలి. ఖాకీ డ్రెస్ అంటేనే త్యాగనిరతి అని, ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడటం లో,శాంతి భద్రతలు పరిరక్షణలో పోలిసులుది అత్యంత ముఖ్యమైన పాత్ర అని, వారి ప్రాణాలను ఫణంగా పెట్టి సమాజ రక్షణ లో పోలీస్ లు చేసిన త్యాగాలను ముఖ్యమంత్రి గుర్తు చేసినారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రఘాఢ సానుభూతి తెలిపినారు. శాంతి భద్రత ల పరిరక్షణలో మరింత ఖచ్చితంగా వ్యవహరించడం ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగలుకు సార్ధకత చేకూర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గరితోపాటు, హెూం శాఖా మాత్యులు తానేటి వనిత , రాష్ట్ర డి.జి.పి. కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఐ.పి.ఎస్. ఐ.పి.ఎస్. అధికారులు, పోలీస్ కుటుంబాలు, మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గున్నారు.

# 25 నుంచి 'నిజం గెలవాలి' నారా భువనేశ్వరి యాత్ర



అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఇప్పటిదాకా ప్రజల్లోకి వెళ్లింది లేదు. కానీ, స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టయ్యాక ఆమె బయటికి రావాల్సి వస్తోంది. ఈ క్రమంలో, ఆమె ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వెల్లడించారు. 'నిజం గెలవాలి' పేరుతో నారా భువనేశ్వరి ఈ నెల 25 నుంచి రాష్ట్రంలో యాత్ర చేపడతారని తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ అయ్యాక ఆవేదనతో మరణించినవారిని ఆమె పరామర్శిస్తారని వివరించారు. చంద్రగిరి నియోజక వర్గం నుంచి భువనేశ్వరి యాత్ర ప్రారంభిస్తారని లోకేశ్ వెల్లడించారు. యాత్ర ప్రారంభానికి ముందు భువనేశ్వరి ఈ నెల 24న తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని తెలిపారు. తిరుమల నుంచి అదే రోజున బయల్దేరి నారావారిపల్లెకు వెళతారని లోకేశ్ చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు. అయితే ఈ సమావేశంలో భావోద్వేగానికి లోనైన లోకేష్.. సమావేశ వేదికపై కన్నీళ్లు పెట్టుకున్నారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని ప్రజల కోసం పోరాడారని లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తలవంచడు, తల దించడని అన్నారు. నీతి నిజాయితీయే చంద్రబాబు ఆయుధం అని చెప్పారు. రాష్ట్ర ప్రగతి-ప్రజాసంక్షేమమే లక్ష్యంగా టీడీపీ-జనసేన పొత్తు ప్రకటన అన్నారు.

# పుంగనూరు ఘటన పెత్తందారీ పోకడలకు నిదర్శనం

చిత్తూరు: పుంగనూరు ఘటన పై ట్విట్టర్ ద్వారా నారా భువనేశ్వరి స్పందించారు. "పుంగనూరు ఘటన పెత్తందారీ పోకడలకు నిదర్శనం. పుంగనూరులో శ్రీకాకుళం వాసులను చొక్కాలిప్పించిన ఘటన చూసి నేను షాక్‌కు గురయ్యాను. ప్రజలందరినీ ఈ ఘటన నివ్వెరపరిచింది. రాష్ట్రంలో రౌడీ రాజకీయానికి ఈ దాడి నిదర్శనం. 30 ఏళ్ల క్రితం బీహార్‌లో కూడా ఇంత అరాచక పరిస్థితులు లేవు. పేదలపై పెత్తందారీ పోకడలు అంటే ఇవే! తెలుగుదేశం అంటే ఒక కుటుంబం. తండ్రి లాంటి తమ నేతను అక్రమంగా జైల్లో పెడితే బిడ్డలైన కార్యకర్తలు సైకిల్ యాత్ర చేసుకునే హక్కు కూడా లేదా? నడిరోడ్డుపై అసభ్యంగా సామాన్యులకు మీరు చేసిన అవమానం ప్రజలంతా గమనించారు. ఎల్లకాలం నియంతల పెత్తనం సాగదు.... అంతిమ విజయం ప్రజాస్వామ్యానిదే" అని నారా భువనేశ్వరి తెలిపారు.



# 'గగన్‌యాన్' టీవీ-డీ1 ప్రయోగం విజయవంతం



శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గగన్‌యాన్ మిషన్‌లో తొలి అడుగు పడింది. ఇస్రో తొలి పరీక్ష 'టెస్ట్ వెహికిల్ అబార్ట్ మిషన్'(టీవీ-డీ1)ప్రయోగం విజయవంతమైంది. శనివారం ఉదయం శ్రీహరికోట నుంచి నింగిలోకి సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ దూసుకెళ్లగా.. క్రూ మాడ్యూల్ పారాచూట్‌ల సాయంతో కిందకు సురక్షితంగా ల్యాండ్(సముద్రంలోకి) అయ్యింది. గగన్‌యాన్‌లో వ్యోమగాముల భద్రతకు సంబంధించి కీలకమైన ఈ సన్నాహక ప్రయోగం సక్సెస్ కావడం పట్ల.. ఇస్రో శాస్త్రవేత్తలు సంతోషం వ్యక్తం చేశారు. గగన్‌యాన్ టెస్ట్ లాంచ్ విజయవంతం అయ్యిందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. పారాచ్యూట్‌లు సమయానికి తెరుచుకున్నాయని.. క్రూ మాడ్యూల్ తిరిగి సేఫ్‌గా సముద్రంలో ల్యాండ్ అయ్యిందని తెలిపారు.

తొలుత స్వల్ప అంతరాయం

తొలుత టీవీ-డీ1 ప్రయోగాన్ని ఉదయం 8 గంటలకు చేపట్టేందుకు ఇస్రో ప్రయత్నించింది. అయితే, సాంకేతిక లోపం తలెత్తడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేసినట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. క్రమరాహిత్యం కారణంగా ఆన్‌బోర్డ్ కంప్యూటర్ ప్రయోగాన్ని నిలిపివేసిందని ఎస్.సోమనాథ్ వివరించారు. ఈ లోపానికి కారణాన్ని విశ్లేషించుకుని తిరిగి ప్రయోగాన్ని చేపడతామని తెలిపారు. ఉదయం 8 గంటలకు జరగాల్సిన ప్రయోగాన్ని తొలుత అరగంటపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత ఆటోమేటిక్ లాంచ్ సీక్వెన్స్‌కు 8.45 గంటలకు షెడ్యూల్ చేశారు. చివరికి ప్రయోగానికి కేవలం 5 సెకన్ల ముందు ప్రయోగాన్ని నిలిపివేశారు. అనంతరం ఆ లోపాన్ని గుర్తించి సరిచేశారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు రెండోసారి ప్రయత్నించగా.. ఈ సన్నాహక పరీక్షను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది.

# 31న ఎపి కేబినేట్ మీటింగ్



అమరావతి: ఈ నెల 31న ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ నెల 31న వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే మంత్రులకు, అధికారులకు సమాచారం అందించినట్టు పేర్కొన్నారు. సచివాలయంలోని అన్ని శాఖల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు/ ముఖ్య కార్య దర్శులు/ కార్యదర్శులు తమ ప్రతిపాదనలను క్యాబినెట్ హ్యాండ్ బుక్ లో వివరించిన విధంగా నిర్ణీత ఫార్మాట్ లో పంపాలనీ, సాధారణ పరిపాల నకు సూచించిన సూచనల్లో జారీ చేసిన సూచనలతో సహా ఎప్పటికప్పుడు ఆదేశాలను పాటించాలని కోరారు. కాగా, ఈ కేబినెట్ సమావేశంలో రాజధాని మార్పు, విశాఖ నుంచి పాలన కొనసాగించడం సహా పలు కీలక అంశాలపై చర్చ జరగనుందని సమాచారం. పలు సంక్షేమ పథకాలపై కూడా కీలక నిర్ణయాలు తీసుకకునే అవకాశ ముందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే దసరా తర్వాతి నుంచి విశాఖపట్నం నుంచి పాలన సాగించనున్నట్టు వైఎస్ఆర్సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నిరర్ధక సొమ్మును వృద్ధుల సంక్షేమం కోసం కేటాయించాలి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం స్థానిక బందరు లాకుల సమీపంలో ఉన్న సంఘం కార్యాలయం నందు జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వేమూరు బాబురావు మాట్లాడుతూ ఇటీవల పూనా లో జరిగిన సంఘం జాతీయ మహాసభల నిర్ణయాలు వివరించారు. దేశ వ్యాపితంగా వివిధ బ్యాంకుల్లో ఎవ్వరూ క్లెయిమ్ చేయని నిరర్ధక సొమ్మును వృద్ధుల సంక్షేమం కోసం కేటాయించాలని, రైల్వే ప్రయాణంలో వృద్ధులకు రాయితీలు కల్పించాలని జాతీయ స్థాయిలో కుటుంబ పోషణ చట్టం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన సీపీఐ నాయకులు, సంఘం సహాయ కార్యదర్శి శ్రీరామచంద్ర మూర్తి గారి చిత్ర పటానికి పూల దండలతో నివాళులు అర్పించారు. కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, రిటైర్ సంఘం నాయకులు బోస్ మాట్లాడుతూ ఆర్టీసి లో కార్మిక నాయకునిగా, విరమణ తర్వాత పెన్సనర్స్ హక్కుల కోసం అలాగే వాకర్స్ సంఘంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి డి సాంబశివరావు, నాదెళ్ల సుమతి దేవి, తొండెపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పరిణయ వేదిక ప్రారంభం



పల్నాడు ప్రజాపాలన ప్రతినిధి :జిల్లా మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలో శనివారం సరయు బ్రాహ్మణ పరిణయ వేదికను ప్రారంభించారు .వైబీవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వేదిక ప్రారంభ కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన బ్రాహ్మణ ప్రముఖులు హాజరైనారు. ఎటువంటి రుసుములు, ఫీజులు లేకుండా ఉచిత సేవలను అందించనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎవరైనా ఈ వేదిక వద్దకు వచ్చి తమ వివరాలను ఉచితం గా పొందుపరచుకోవచ్చునని, అలాగే రాష్ట్ర నలుమూలలకు చెందిన వధూవరుల వివరాలను ఈ వేదిక వద్ద ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. హాజరయిన సభ్యులు వేదిక పరిపాలక కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వైవి రమేష్ బాబు, అధ్యక్ష కార్యదర్శులుగా వైబివి శ్రీనివాసరావు, చందవరం నరేంద్ర శర్మ ,సహాయ కార్యదర్శిగా వంకాయలపాటి ప్రేమ కుమార్, మహిళా ప్రతినిధిగా బృందావనం లతా రాణి ,సభ్యులుగా ఇరువురిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. విశ్రాంత తహశీల్దార్ యడ్లపాటి బాలసుబ్రమణ్యం ,పలు బ్రాహ్మణ సంఘాలకు చెందిన ఏకా మారుతి రామ శర్మ, పోలూరి రామచంద్రమౌళి, మైదఓలు శివరామకృష్ణ, పావులూరి శేషగిరిరావు,ఎల్ ఐ సీ కె వీ లక్ష్మీనారాయణ, పెళ్లూరి పవన్ కుమార్, తదితరులు హాజరైనారు.

## జిపిఎస్ విధానం అమలు చెయ్యడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం...

**జిల్లా అధ్యక్షుడు మెండ.రామారావు**



శ్రీకాకుళం :ప్రజాపాలన ప్రతినిధి :జిల్లా సిపిఎస్ ఉద్యోగులతో జిపిఎస్ అమలును నిరసిస్తూ నేడు కలెక్టరేట్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఏపీసీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు మెండ. రామారావు మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరణ తప్ప వేరే ప్రత్యామ్నాయం మాకొద్దని, ప్రస్తుత సీఎం ఎన్నికలకు ముందు మేము వస్తె తప్పనిసరిగా ఓపిఎస్ అమలు చేస్తామని మాట ఇచ్చి మా మద్దతు తో గెలిచి, ఇప్పుడు మా గొంతు కోసే జిపిఎస్ విధానం తీసుకురావడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. హామీ ఇవ్వని రాజస్థాన్, జార?ండ్, చత్తిస్ గడ్, హిమాచల్ ప్రదేశ్,పంజాబ్ రాష్ట్రాల్లో ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించారు. ఇప్పటికే పచ్చిమ బెంగాల్ నందు ఓపిఎస్ విధానం అమలులో ఉంది. త్వరలోనే కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఇంకొన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్ అమలు చెయ్యడానికి సంసిద్ధతను వ్యక్తపరిచాయి. రానున్న ఎన్నికకలలో ఓపిఎస్ విధానం ముఖ్య భూమిక పోషిస్తుంది. మన రాష్టంలో ఓపిఎస్ సాధన కోసం ఏపీసీపీఎస్ఈఏ అలుపెరగని పోరాటాలు చేస్తూ వస్తుందని, ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులందరు జిపిఎస్ విధానం అమలు చెయ్యడాన్ని ముక్త కంఠంతో నిరసన తెలీజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు శరత్, స్టేట్ కౌన్సిలర్ వి.వి.రాజు, సోనీ కిరణ్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న ప్రగతి బాట పథకంతో

## వడ్డెర్ల జీవితాలలో వెలుగు తెస్తాం : కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా వస్తున్న కానున్న నూతన వడ్డెర సోదరులకు పెద్ద పీఠ వేస్తామని,వడ్డే ఓబన్న ప్రగతి బాట పథకంతో వడ్డెర్ల జీవితాలలో వెలుగు తెస్తామని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నూతన పార్టీ మేనిఫెస్టోలో వడ్డెర్ల లో ప్రతి కుటుంబం లక్షాధికారి కావటానికి “”వడ్డే ఓబన్న ప్రగతి బాట పథకం”” ప్రారంభిస్తామని అన్నారు. ఈ పథకం గురించి కుల్లాయప్ప అనంతపూర్ సూచించారని అన్నారు. వడ్డెర ల సంక్షేమం కోసం త్వరలో రాబోతున్న నూతన రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో చేయనున్న పలు పనుల గురించి విశ్లేశించారు.

**1. సొసైటీలకు క్వారీల కేటాయింపు 2.మట్టి పని రాయి పని కట్టెడు పనులు కాంట్రాక్ట్స్ వీరికే కేటాయించే కేటాయించడం3. ట్రాక్టర్ లేక లారీలు ,క్వారీ నడపటానికి కావలసిన సామాగ్రి ,మట్టి పని ,రాయి పని ,కట్టెడు పనులు ,కాంట్రాక్ట్స్ వీరికే కేటాయించే కేటాయించడం4.కోఆపరేటివ్ బ్యాంక్ ద్వారా Rs 1000/-నుంచి 10 లక్షల రూపాయలు వరకు పావల వడ్డీతో రుణ సదుపాయం5. ఉచిత నిర్బంధ విద్య6.ఉచిత ఆరోగ్య సదుపాయాలు7.పక్క గృహం8. ఉద్యోగ కల్పన అన్ అన్ ఎంప్లాయ్మెంట్ హామీ9.అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదినమీద రిజర్వేషన్స్ 10. పోలీస్ వ్యవస్థ నుంచి రక్షణ గురించి ఉచిత న్యాయ సేవలు.** బహుజనులు అందరు పార్స్ ఆధ్వర్యంలో వస్తున్న త్వరలో రాబోతున్న నూతన రాజకీయ పార్టీ కి అండగా నిలవాలన్నారు.

## సీట్ల లెక్కల్లో జనసేన




ఏలూరు, అక్టోబరు 21, :జనసేన ఎన్నికలకు సిద్ధమవుతుంది. తెలుగుదేశం పార్టీతో పొత్తును ప్రకటించిన తర్వాత పవన్ కొంత స్పీడ్ పెంచారు. నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించడమే కాకుండా కమిటీలో కొత్తవారికి చోటు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే తాము ఏ ఏ స్థానాల్లో పోటీ చేస్తామన్న దానిపై పవన్ కల్యాణ్‌కు ఒక స్పష్టత ఉందని తెలుస్తోంది. అందులో భాగంగానే అక్కడ ఇన్‌ఛార్జులను నియమిస్తూ పార్టీ బలోపేతానికి పనిచేయాలని నేతలను ఆదేశిస్తున్నట్లు తెలిసింది. చాలా రోజుల తర్వాత మంగళగిరి వచ్చిన పవన్ కల్యాణ్ పార్టీ నేత నాదెండ్ల మనోహర్ తో సమావేశమయ్యారు. త్వరలోనే టీడీపీ, జనసేన పొత్తుల మధ్య చర్చ జరగనున్న నేపథ్యంలో సీట్ల పంపకంపై కూడా వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. సీట్లు తాము వదిలేసుకున్న నియోజకవర్గాలకు చెందిన నేతలతో ముందుగానే పిలిచి పవన్ మాట్లాడుతున్నట్లు చెబుతున్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ఏదో ఒక పదవి ఇస్తామని హామీ ఇస్తున్నారు. నెల్లూరు పట్టణ నియోజకవర్గం టీడీపీకే వదిలేస్తున్నట్లు అక్కడి నేతకు ముందుగానే చెప్పడం అంటే మూడు నెలల ముందే పవన్ పొత్తుపై ఒక స్పష్టత ఉన్నట్లు అర్థమవుతుంది. తాజాగా ఉంగుటూరు, ఉండి నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించారు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఈ రెండు నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయాలని నిర్ణయించుకునట్లు స్పష్టమవుతుంది. అందుకే అక్కడ నియోజకవర్గ ఇన్‌ఛార్జులను నియమించారు. పొత్తులో భాగంగా ఈ రెండు స్థానాలను జనసేన దక్కించుకునే అవకాశముంది. ఉంగుటూరు నియోజకవర్గంలో టీడీపీ నుంచి గన్ని వీరాంజనేయులు గతంలో ప్రాతినిధ్యం వహించారు. ఆయనకు ఈసారి జనసేన నుంచి ముప్పు పొంచి ఉన్నట్లేనని అనుకోవాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో ఇక్కడ వైసీపీ విజయం సాధించింది. ఈసారి ఇక్కడి నుంచి జనసేన పోటీ చేయాలని భావిస్తున్నట్లుంది. ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పత్సమట్ల ధర్మరాజును నియమించారుఇక అదే జిల్లాలోని మరో నియోజకవర్గంలోని ఉండి పైన కూడా జనసేన కన్నేసినట్లే కనపడుతుంది. ప్రస్తుతం ఉండిలో టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నారు. మంతెన రామరాజు ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉండిలో జనసేనకు పట్టుంది. అందుకే ఈ నియోజకవర్గాన్ని కూడా తాము పొత్తులో భాగంగా తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లుంది. ఇక్కడ ఇన్‌ఛార్జిగా జుత్తిగ నాగరాజును పవన్ నియమించారు. జనసేన ఎక్కువగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనే పోటీకి ఉత్సాహం చూపుతుంది. అందుకే ముందుగానే ఇన్‌ఛార్జులను నియమిస్తూ పవన్ ఒకింత స్పీడ్ పెంచారంటున్నారు జనసేన పార్టీ నేతలు. మరో వైపు సిట్టింగ్‌లందరికీ టీడీపీ టిక్కెట్ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మరి పొత్తులో ఈ సీట్లను జనసేన ఎలా దక్కించుకుంటుందన్నది చూడాల్సి ఉంది.



**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నూతన రాజకీయ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్ తట్టి అర్జున్ రావు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ దాసరి కేశవులు, స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ మరియు ఇతర సభ్యులు.**

## ఎపిలో వైట్ స్టోన్ మాఫియా..

(మొదటిపేజీ తరువాయి)

ఆ లెక్కన రోజుకు 10 నుంచి 20 కోట్లకు పైగా విలువైన రాయి తరలిపోతుంది. అయితే మాఫియాకు లారీ రాయి ఎగుమతి చేయడానికి రూ.లక్ష నుంచి లక్ష 50 వేలు మాత్రమే ఖర్చవుతున్నాయి. ఈ ప్రాంతంలో త్రవ్విన రాయిని గ్రేడింగ్ పట్టి చెన్నైకు పంపితే ఒక్కో లారీకి రూ.4 లక్షలకు పైగా ఆదాయం వస్తుంది. దీంతో మాఫియా పెద్దఎత్తున తెల్ల రాయిని దోపిడీ చేస్తుంది.

**రెవెన్యూ, ఫారెస్టు భూములే టార్గెట్**

ఈ ప్రాంతంలో రెవెన్యూ, ఫారెస్టు భూములు అధికంగా ఉన్నాయి. వాటిలో తెల్లరాయి పుష్కలంగా ఉంది. దీంతో తమను అడిగేవారే ఉండరన్న ధీమాతో మాఫియా రె వెన్యూ, ఫారెస్టు భూములను టార్గెట్‌గా చేసుకుని దోపిడీ చేస్తోంది. మరికొన్ని గ్రామాల పరిధిలో అయితే రైతుల అసైన్‌మెంట్ భూములను లీజుకు తీసుకుని వాటికి నామమాత్రంగా అనుమతులు తీసుకుని అనధికారికంగా ప్రభుత్వ భూముల్లో త్రవ్వకాలు జరుపుతున్నారు. అయితే ఈ విషయం రెవెన్యూ, ఫారెస్టు, పోలీసు అధికారులకు తెలిసినప్పటికీ కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడాన్ని బట్టి చూస్తుంటే మాఫియా నుంచి వారికి పెద్దఎత్తున ముడుపులు అందుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సైదాపురం మండల పరిధిలో వందలాది ఎకరాల రెవెన్యూ, ఫారెస్టు భూములు ఉన్నాయి. వాటికి పరిధిలో కొన్ని ప్రైవేటు భూములు ఉండడంతో కొంతమంది మాఫియా తమ దోపిడీ గుట్టు రట్టు కాకుండా ఉండేందుకు ముందుచూపుతో మొక్కుబడి అనుమతులను తీసుకుంటుంది. ప్రభుత్వానికి కొంత మొత్తాన్ని చెల్లించి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా తాము అన్ని అనుమతులతో త్రవ్వకాలు జరుపుతున్నామని నమ్మించేలా మాఫియా హైడ్రామా ఆడుతోంది. అక్కడ జరుగుతున్న అక్రమ త్రవ్వకాలన్నీ రెండు జిల్లాల అధికారులకు తెలిసినప్పటికీ కనీసం దాడులు చేస్తున్న దాఖలాలు కూడా లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

**చెన్నై టు..చైనాకు ఎగుమతి**

సైదాపురం పరిధిలోని తెల్లరాయిని జేసీబీ యంత్రాలతో బయటకు తీస్తున్నారు. అక్కడే రాయిని గ్రేడింగ్ చేసి లారీల ద్వారా చెన్నైకు సరఫరా చేస్తున్నారు. అయితే సైదాపురం నుంచి రాజమార్గంలోనే లారీలు తెల్లరాయిని తీసుకెళ్తున్నాయి. మార్గమధ్యంలో పలు చెక్‌పోస్టులు ఉన్నాయి. అలాగే ఏపీ, తమిళనాడు సరిహద్దులో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు కూడా ఉంది. ఇన్ని తనిఖీ కేంద్రాలు ఉన్నా తెల్లరాయి మాత్రం అక్రమంగా తరలిపోతూనే ఉంది. చెన్నైకు సరఫరా అయిన రాయిని అక్కడి నుండి నౌకల మార్గం ద్వారా చైనాకు తరలిస్తున్నారు. ఇన్ని ప్రధాన మార్గాల గుండా అనుమతులు లేని తెల్లరాయిని రాజమార్గంలోనే తరలిపోతున్నా సంబంధిత అధికారులు ఎక్కడా దాడులు చేసి కేసులు నమోదు చేసిన దాఖలాలు మొక్కుబడిగానే ఉన్నాయంటే మాఫియాకు అధికారుల అండదండలు ఏ స్థాయిలో లభిస్తున్నాయో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులు మాఫియా ఆదాయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారాన్ని అందిస్తున్నారు. అదే అక్రమంగా తరలిపోతున్న తెల్లరాయికి అన్ని అనుమతులు తీసుకునేలా చేస్తే ప్రభుత్వానికి మరింత ఆదాయం చేకూరే అవకాశం లేకపోలేదు.

# చలానా స్కామ్ లో మాజీ డీజీపీ అల్లుడు

విజయవాడ, అక్టోబరు 21, :కోట్లాది రుపాయల ట్రాఫిక్ చలాన్ల సొమ్మును సొంత ఖాతాలకు మళ్లించుకున్న వ్యవహారంలో మాజీ డీజీపీ అల్లుడిపై కేసు నమోదైంది. ఏపీలో సంచలనం సృష్టించిన వ్యవహారంలో పోలీసుల తీరుపై విమర్శలు రావడంతో కేసు వివరాలను బయట పెట్టారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ప్రకటించారు. ఏపీ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులు పోలీసు శాఖకు చెల్లించిన జరిమానాలను దారి మళ్లించిన కేసులో మాజీ డీజీపీ అల్లుడుతో పాటు పలువురిపై గుంటూరు జిల్లా తాడేపల్లిలో కేసు నమోదైంది. ఈ కేసులో కీలక సూత్రధారి కొమ్మిరెడ్డి అవినాశ్ పరారీలో ఉన్నట్లు ప్రకటించారు. ఏపీ పోలీసుశాఖను మోసం చేసి రూ.40 కోట్ల రుపాయలు దోచుకున్న మాజీ డీజీపీ అల్లుడి వ్యవహారంలో ఎట్టకేలకు పోలీసులు స్పందించారు. ఈ వ్యవహారం వెలుగు చూడటంతో నిందితులపై కేసు నమోదు చేశారు. ఏకంగా పోలీసులకే బురిడీ కొట్టించిన వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులు మౌనం వహించడంపై విమర్శలు వచ్చాయి. చిన్నాచితక కేసులకు హడావుడి చేసే పోలీసులు కోట్లాది రుపాయలు దోచుకున్న ఘటనలో మౌనం వహించడంపై సందేహాలు తలెత్తాయి. ఈ వ్యవహారంపై మీనమేషాలు లెక్కించిన పోలీసులు చివరకు గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. డేటా ఎవాల్వ్ సంస్థతో పాటు దాని సీఈవో కొమ్మిరెడ్డి అవినాశ్, కొత్తపల్లి రాజశేఖర్, మరికొందరిని ఈ కేసులో నిందితులుగా చేర్చారు. నిందితులపై ఐపీసీ 409 నేరపూరిత విశ్వాసఘాతుకం, ఐపీసీ 420 సెక్షన్లతో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 65 కింద వీరిపై అభియోగాలు మోపారు. ట్రాఫిక్ చలాన్ల చెల్లింపుల మోసం కొన్ని నెలలుగా పోలీసుశాఖలో అంతర్గతంగా దర్యాప్తు జరుగుతోంది. సెప్టెంబర్ నెలలోనే కేసు నమోదైనా.. బయటకు రానీయకుండా తొక్కిపెట్టారు. తాడేపల్లిలో కేసు నమోదైన తర్వాత కేసు వివరాలను ఐజీ పాలరాజు అధికారికంగా ప్రకటించారు. ఈ చలానా కుంభకోణంలో రూ.36.52 కోట్లు దుర్వినియోగం అయినట్టు చెప్పారు. కొమ్మిరెడ్డి అవినాష్‌కు చెందిన రేజర్ పీఈ ఖాతాకు మళ్లించినట్లు గుర్తించామన్నారు. పీఈ ఖాతా నుంచి డీజీ ఖాతాకు నగదు జమ కాలేదన్నారు. నాలుగేళ్లకు పైగా నగదు దారి మళ్లిస్తున్నట్లు చెప్?పరు. నిధుల మళ్లింపు విషయాన్ని సెప్టెంబర్‌లో తిరుపతి యూనిట్‌లో గుర్తించామని, డేటా సొల్యూషన్స్ నిర్వాహకుడు అవినాష్‌ను సంజాయిషీ అడిగామని చెప్పారు. నిధుల దుర్వినియోగంపై అవినాష్‌ను సంజాయిషీ కోరామని, డేటా సొల్యూషన్స్ ప్రతినిధి రాజశేఖర్‌ను ప్రశ్నించినా సరైన సమాచారం ఇవ్వకుండా అవినాష్ కాలయాపన చేశారని వివరించారు. దీంతో రాజశేఖర్ ను అరెస్ట్ చేసి విచారణ జరిపామన్నారు. విచారణలో నిధులు దుర్వినియోగం చేసినట్లు అంగీకరించారని, అవినిష్ ఆస్తుల విషయమై సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాసినట్లు చెప్పారు. ఆస్తుల క్రయవిక్రయాలకు తావులేకుండా సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాశామని, త్వరలోనే నిందితుడు అవినాష్‌ను పట్టుకుంటామని, కొమ్మిరెడ్డి అవినాష్ మాజీ డీజీపీకి బంధువని ఐజీ పాలరాజు చెప్పారు. మరోవైపు నాలుగున్నేరుళ్లుగా ట్రాఫిక్ చలాన్ల సొమ్ము పోలీసు ఖాతాలకు జమ కాకపోయినా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసు శాఖలోని సాంకేతిక విభాగాల్లో ఉన్న అధికారులకు కూడా ఈ వ్యవహారంలో ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. మాజీ డీజీపీతో ఉన్న సన్నిహిత సంబంధాలతోనే ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్టు వదిలేశారని చెబుతున్నారు. పేమెంట్ గేట్‌వేల నుంచి వసూలైన సొమ్మును నిర్దిష్ట వ్యవధిలోగా ప్రభుత్వ ఖాతాలకు చెల్లించకపోయినా ఏళ్ల తరబడి ఎందుకు కళ్లు మూసుకున్నారనే సందేహాలు ఉన్నాయి.

ఈ అక్రమంలో ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఐపీఎస్ అధికారుల ప్రమేయం కూడా ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయిఈ చలాన్ల టెండర్ల ప్రక్రియలో కీలకంగా వ్యవహరించిన అధికారులతో పాటు ఈ వ్యవహారాలను పర్యవేక్షించే అధికారులను కూడా ప్రశ్నిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని చెబుతున్నారు. నిందితుల్ని కాపాడేందుకు ఉన్నత స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. మరోవైపు మాజీ డీజపీ అధికార పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఎన్నికల్లో ఎంత ఖర్చైనా భరించేందుకు సిద్ధమని ఇప్పటికే ముందుకు వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది.

# చంద్రబాబు హౌస్ రిమాండ్ పేరుతో కొత్త నాటకం: ఎంపి మార్గాని

రాజమండ్రి :రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయు డుకు ప్రాణ హాని ఉందంటూ టీడీ పీ చేస్తున్న ఆరోపణలపై వైసీపీ ఎంపీ మార్గాని భరత్ స్పందించారు. రాజమ హేంద్రవరం సెంట్రల్ జైలుకు అత్యంత సెక్యూరిటీ ఉందదని వెల్లడించారు.ఇక చంద్ర బాబుకు వీవీఐపీ కంటే అంత్యత సెక్యూరిటీ కల్పించిన ట్లు జైలు సూపరింటెండెంట్ ఇప్పటికే నివేదిక ఇచ్చార ని చెప్పుకొచ్చారు. జైలులోనే చంద్రబాబుకు భద్రత ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు.ప్రభుత్వం చం ద్రబాబుకు కావా ల్సిన ప్రతీ సౌకర్యాన్ని కల్పించిందని ఎంపీ భరత్ వెల్లడించారు. చంద్రబాబు హౌస్ రిమాం డ్ పేరుతో కొత్త నాటకం ఆడుతున్నారని మండిపడ్డా రు. జైలు నుంచి బయటకు వచ్చేందుకే హౌస్ రిమాండ్ పిటిషన్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని విరుచుకు పడ్డారు.

## పోలీసు అమరవీరుల స్మృతి దినోత్సవం

ఏలూరు :ఏలూరు పోలీసు ప్రధాన కార్యలయం వద్ద గల పోలీసు పరేడ్ గ్రౌండ్ లో పోలీసు అమరవీరుల స్మృతి దినం- 2023 కార్యక్రమానికి అతిథులుగా ఏలూరు రేంజ్ ఏలూరు డిఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలక్టరు వే.ప్రసన్న వెంకటేష్, జిల్లా పరిషత్ ఛైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ పూజ, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డివిజన్ డిఎఫ్ఓ శివశంకర్, తదితరులు హాజరయ్యారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించి అమర వీరులు కు స్మృతి పేరేడు ను నిర్వహించారు. నిస్వార్థమైన, అంకితభావంతో కూడిన సేవలందిస్తూ ప్రాణాలర్పించిన త్యాగధనులందరికీ నివాళు లర్పించారు.ఈ సంవత్సరం దేశం మొత్తముమీద 188 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో -01, ప్రాణాలు కోలుపోయిన అమర వీరులులకు శ్రద్ధాంజలి ఘటించారు.

# పొమ్మనకుండా పొగబెడుతున్నారా..?

ఒంగోలు, అక్టోబరు 21, :మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యవహారం వైఎస్ఆర్‌సీపీలో కలకలం రేపుతోంది. సీఎం జగన్ కు దగ్గర బంధువు అయినప్పటికీ ఆయనకు పార్టీలో అవమానాలు ఎదురవుతున్నాయి. మూడు రోజుల క్రితం ప్రకాశం జిల్లాలో పోలీసుల తీరుని నిరశిస్తూ గన్‌మెన్‌లను బాలినేని శ్రీనివాస రెడ్డి సరెండర్ చేశారు. హైదరాబాద్ నుంచి పోలీసు ఎస్కార్ట్ వాహనం, గన్ మెన్‌లు లేకుండానే తాడేపల్లికి బాలినేని వచ్చారు. ధనుంజయ రెడ్డితో భేటీ అయ్యారు. తర్వాత సీఎం జగన్ను కలిశారో లేదో స్పష్టత లేదు కానీ.. తన విషయంలో ఉద్దేశపూర్వకంగా చేస్తున్న అవమానామాలపై అసహనం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. మంత్రి పదవి కోల్పోయినప్పటి నుంచి వైసీపీలో ప్రాధాన్యత తగ్గిందనే భావనలో బాలినేని ఉన్నారు. పార్టీలో, ప్రభుత్వ అధికారుల వద్ద తన మాటకి విలువ లేకుండా పోయిందని సన్నిహితుల వద్ద బాలినేని అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.ఒంగోలులో



ఇటీవల నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాల స్కాం వెలుగు చూసింది. ఇందులో నిందితులు బాలినేని అనుచరులన్న ప్రచారం జరిగింది. ఇదంతా బాలినేని కనుసన్నల్లో జరిగిందని చెప్పుకోవడం ప్రారంభించారు. దీంతో ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఒంగోలులో జరిగిన భూ కబ్జాను సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. తన రాజకీయ జీవితంలో ఇంతటి క్షోభకు ఎప్పుడూ గురి కాలేదని తెలిపారు. తనకు తెలియకుండా భూ కబ్జా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూ కబ్జా దోషులను పట్టుకోవాలని,. తన అనుచరులు ఉన్నా చర్యలు తీసుకోవాలని ధనుంజయ్ రెడ్డికి తెలిపారు. ఈ కేసులో నిష్పాక్షికంగా వ్యవహరించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించాలని ధనుంజయ్ రెడ్డిని ఎమ్మెల్యే బాలినేని కోరినట్లుగా తెలుస్తోంది. బాలినేని.. సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఆప్తుడు, దగ్గర బంధువు. అయితే ప్రకాశం జిల్లాలో చక్రం తిప్పుతున్న మరో నేత వైవీ సుబ్బారెడ్డి కూడా బంధువే. పార్టీలో తగిన గౌరవం లేకపోవడం.. బాధను వెళ్లగక్కుతూ అల్టిమేటం జారీచేయడం.. ఇంతలోనే తాడేపల్లి నుండి పిలుపు రావడం కామన్ గా జరుగుతోంది. ఇటీవల బాలినేని ముఖ్య అనుచరులైన భవనం శ్రీనివాసరెడ్డి, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డిని పార్టీ సస్పెండ్ చేసింది. వీరిద్దరూ దర్శి, మార్కాపురం నియోజకవర్గాల్లో కీలకంగా వ్యవహరిస్తూ ఉంటారు. బాలినేనికి కనీసం సమాచారం కూడా ఇవ్వకుండానే వీరిని సస్పెండ్ చేశారు. ఈ చర్యలపై బాలినేని తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించిన బాలినేని.. 48 గంటల్లోగా తన అనుచరులను తిరిగి పార్టీలోకి తీసుకోకపోతే డైరెక్ట్ గా జగన్ ను కలుస్తానని హెచ్చరిక లాంటి ప్రకటన చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. ఒంగోలు ఎంపీ మాగుంట, బాలినేని శ్రీనివాసుల రెడ్డి ఇప్పుడు కలిసి రాజకీయాలు చేస్తున్నారు. మాగుంట శ్రీనివాస రెడ్డి తన కొడుకుకు రాజకీయ భవిష్యత్ ఇవ్వాలను కుంటున్నారు అనూహ్యంగా ఆయన జైలుకెళ్లారు. ఈ సమయంలో వైసీపీ నుంచి జగన్ రెడ్డి నుంచి కనీస సపోర్ట్ రాలేదన్న అసంతృప్తిలో ఉన్నారు. అయితే మాగుంట మాత్రం ఎప్పుడూ బయటపడలేదు. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు పోటీ చేస్తారని చెబుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి టిక్కెట్ ఇస్తారో లేదో ఎప్పుడూ స్పష్టత ఇవ్వలేదు. అయితే బాలినేని మాత్రం? మాగుంట కొడుకే పోటీ చేస్తారని చేస్తున్నారు. తాను అసెంబ్లీకి మాగుంట పార్లమెంట్ కు పోటీ చేస్తారని ప్రకటిస్తున్నారు పార్టీలో తమకు ఎదురవుతున్న పరిస్థితులపై వారిద్దరూ రగిలిపోతున్నారు. బాలినేని మరి ఏ పార్టీలోకి వెళ్లలేరు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక జగన్ తొలి కేబినెట్ లో స్థానం దక్కినా, మలి క్యాబినెట్ లో పదవి పోయిన తరువాత వైసీపీలో బాలినేనికి ప్రాధాన్యత సంగతి అటుంచి కనీస గౌరవం కూడా లేకుండాపోయింది. పార్టీలో పరిస్థితి అలా ఉంటే.. కనీసం ఎమ్మెల్యే అన్న గౌరవం కూడా అధికారులు ఇవ్వడం లేదు. ఆఖరికి పోలీసులు, ఎమ్మార్వోలు, ముఖ్య అధికారుల బదిలీల విషయంలో ఆయనకు కనీస సమాచారం ఉండటం లేదు. అందుకే ఆయన ఉక్కపోతను ఎదుర్కొంటున్నారు. పార్టీ మారలేని పరిస్థితి ఆయనది.

# కళింగ బ్లాక్ లో సీఎంవో...



విశాఖపట్టణం, అక్టోబరు 21, :విశాఖకు రాజధాని పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డిసెంబరు నుంచే విశాఖ నుంచి పాలన అందించేందుకు రెడీ అవుతున్నారు. రుషికొండపై నాలుగు బ్లాకుల్లో మొత్తం 13,542 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భవనాల నిర్మాణం జరుగుతోంది. ముఖ్యమంత్రి నివాసంతో పాటు సీఎం కార్యాలయం ఉండనున్నాయి. ముఖ్యమంత్రి విమానాశ్రయం నుంచి రుషికొండకు హెలికాప్టర్ ద్వారా చేరుకునేలా బీచ్‌లోని హెలిప్యాడ్ ఉపయోగిస్తారన్న ప్రచారం సాగుతోంది. రుషికొండ చుట్టూ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేసేశారు. కొండ చుట్టూ మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు పెట్టారు. 24 గంటలూ నిఘా పెట్టారు. కొండ వద్ద విశాఖ- భీమిలి బీచ్ రోడ్డు వైపు రెండు, కొండ వెనుక సముద్ర తీరంలో ఒక తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. అటువైపు ఎవరూ రాకుండా పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. ఎవరైనా వచ్చిన వెనక్కి పంపేస్తున్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కుటుంబంతో ఉండేందుకు విజయనగర బ్లాక్‌ను 3,764 చ.మీ.లతో నిర్మాణం చేస్తున్నారు. ఇంట్లో నుంచి బయటకు వస్తే సముద్రం అందాలు ఆహ్లాదకరంగా కనిపించనున్నాయి. ఇందులోనే ప్రెసిడెన్షియల్ సూట్ గదులను సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కోసం కళింగ బ్లాక్‌ను సిద్ధం చేస్తున్నారు అధికారులు. 5,753 చ.మీ.లలో కళింగ బ్లాక్ నిర్మాణం చేపట్టినప్పటికీ, ఆ తర్వాత 7,266 చ.మీ.లకు పెంచారు. ప్రస్తుతం నిర్మిస్తున్న నాలుగు భవనాల్లో ఇదే పెద్దది. 1,821.12 చ.మీ.లలో వేంగి బ్లాకులను ఇప్పటికే సిద్ధం చేయగా, 690.40 చ.మీ.లలో నిర్మిస్తున్న గజపతి బ్లాక్ పనులు చివరి దశలో ఉన్నాయి. ముఖ్యమంత్రి విమానాశ్రయం నుంచి రుషికొండకు హెలికాప్టర్ ద్వారా చేరుకునేలా బీచ్‌లోని హెలిప్యాడ్ ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో హెలీ టూరిజం నిర్వహించిన సమయంలో హెలిప్యాడ్ నిర్మించారు. అక్కడి నుంచి నేరుగా రుషికొండకు చేరుకునేలా ఇప్పటికే ఒక మార్గాన్ని కొండ వెనుక నుంచి ఏర్పాటు చేస్తున్నారు.జగన్‌మోహన్‌రెడ్డి వైజగ్ కు మకాం మార్చేస్తానని ప్రకటించడంతో అధికారులు అవసరమైన ఏర్పాట్ల నిమగ్నమయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సీఎంవోలో కీలక అధికారుల నివాసాలకు అవసరమైన భవనాలను గుర్తించేందుకు ఐఏఎస్‌లతో ప్రభుత్వం కమిటీ నియమించింది. దీంతో సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీ, విశాఖ నగరంలో అందుబాటులో ఉన్న భవనాల వివరాలు సేకరించే పనిలో బిజీ అయ్యారు. పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, సాధారణ పరిపాలన శాఖ సర్వీసెస్ విభాగం కార్యదర్శి పోలా భాస్కర్ ఇప్పటికే జిల్లా అధికారులతో పలు సార్లు సమావేశం అయ్యారు. ఏ యే ప్రాంతంలో ఏ యే భవనాలు ఖాళీగా ఉన్నాయి ? ఆ భవనాల విస్తీర్ణం ఎంత ? ఏ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు అనుకూలంగా ఉంది ? భద్రతాపరంగా లోపాలు ఏమైనా ఉన్నాయా అన్న అంశాలపై ఐఏఎస్ ల కమిటీ వివరాలు రాబడుతోంది. రుషికొండ వద్ద రాడిసన్ బ్లూ హోటల్ ఎదురుగా ఉన్న పర్యాటకశాఖకు చెందిన మూన్ ల్యాండ్ ప్రాజెక్టు స్థలంపై అధికారులు ఆరా తీస్తున్నారు.ఇక 690 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గజపతి బ్లాక్ ఉంటుంది.ఇక రుషికొండకు 5 నుంచి 10 కిమీ దూరంలో 88 భవనాలు, ఖాళీ స్థలాలను గుర్తించిన జిల్లా యంత్రాంగం వాటిని గురించిన రిపోర్టును త్రీ మెన్ కమిటీకి ఇచ్చింది. అవి దాదాపు 15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటాయని చెబుతున్నారు. మరోవైపు వైజాగ్ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఇంకో 10 లక్షల చదరపు అడుగులు భవనాలు, ఖాళీ స్థలాలు రెడీగా ఉన్నాయంటూ జిల్లా యంత్రాంగం?ముగ్గురు సభ్యుల కమిటీకి నివేదిక ఇచ్చింది. ఇక అధికారుల నివాసాలకు సంబంధించి 1754 ఇండిపెండెంట్ గృహాలు, అపార్ట్‌మెంట్లను గుర్తించింది జిల్లా యంత్రాంగం. వీటిలో 1282 త్రీ బెడ్‌రూమ్ హౌసెస్ ఉంటే, 424 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఉన్నాయి. వీటిలో 15 విల్లాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ మధురవాడ, భీమిలి, అశీల్‌మెట్ట పరిధిలో ఉన్నాయి.ఇక కార్యాలయాల కోసం 15 భవనాల్లో 5 లక్షల 85 వేల చదరపు అడుగులు స్థలం ఉందంటూ జిల్లా యంత్రాంగం నివేదిక ఇచ్చింది. ఈ భవంతులన్నీ ఐటీ హిల్ నెంబర్ 2, హిల్ నెంబర్ 3, రేసపువాని పాలెంలో ఉన్నాయి. అవసరమైతే కల్యాణ మండపాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కూడా అందుబాటులో ఉన్నాయంటూ త్రీ మెన్ కమిటీకి జిల్లా యంత్రాంగం నివేదిక ఇచ్చింది. జిల్లా యంత్రాంగం ఇచ్చిన నివేదికను తీసుకుని అధికారుల నివాసాలు, కార్యాలయాలపై కసరత్తును ముమ్మరం చేయనుంది త్రీ మెన్ కమిటీ

# 23న టీడీపీ, జనసేన సమన్వయ కమిటీ తొలి భేటీ

విజయవాడ, అక్టోబరు 21, :టీడీపీ, జనసేన సంయుక్త కార్యాచరణ కమిటీ తొలిభేటీ ఈనెల 23న జరగనుంది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నారా లోకేశ్, పవన్ కల్యాణ్ అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి పోరాటం, పార్టీల సమన్వయంపై కమిటీ చర్చించనుంది. ఇప్పటికే ఇరు పార్టీలు సంయుక్త కార్యాచరణ కమిటీ సభ్యులను ప్రకటించాయి. ముఖ్యమంత్రి పదవి కంటే తనకు ప్రజల భవిష్యత్తే ముఖ్యమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి పదవి తీసుకోవడానికి నేను పూర్తి సుముఖంగా ఉన్నానని అన్నారు. వైసీపీని గద్దె దించే రాజకీయ ప్రయాణంలో ముఖ్యమంత్రి పదవి తీసుకునే అవకాశం వస్తే దాన్ని కచ్చితంగా స్వీకరిస్తానని, అయితే దాని కంటే ముందు తనకు రాష్ట్ర భవిష్యత్తు, ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. ‘2024లో సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని అధికారం నుంచి దూరం చేసి జనసేన- తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడేలా ప్రతి కార్యకర్త బలంగా పనిచేయాలి. ఈ ప్రయాణంలో ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి నేను సుముఖంగానే ఉంటాను. అంతకంటే ముందు రానున్న ఎన్నికల్లో వైసీపీని తరిమికొట్టి రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అధిక ప్రాధాన్యం ఇస్తాను. దశాబ్దకాలంగా జనసేన రాజకీయ ప్రయాణంలో నాతో కలిసి నడిచిన, పార్టీ అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు’ అని చెప్పారు ‘ప్రతికూల పరిస్థితుల్లోనే ఓ మనిషి అసలు స్వరూపం బయటపడుతుందని చెబుతారు. పార్టీ ప్రతికూల పరిస్థితుల్లో నా వెంట నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీలోకి రాగానే అధికారం, పదవులు వస్తాయని చాలా మంది భావించారు. వారంతా తర్వాత కాలంలో వెళ్లిపోయారు. అయితే ఎలాంటి పదవులు లేకున్నా, అధికారంలోనూ లేకపోయినా నాతో పాటు కలిసి నడిచి, పార్టీ కోసం పనిచేసిన వారు ఎందరో ఉన్నారు. వారి సేవలు, వారిని నిత్యం గుర్తుపెట్టుకుంటాను. 2024లో సమష్టిగా రాష్ట్ర బాగు కోసం, వైసీపీని తరిమికొట్టడం కోసం పని చేయాల్సిన అవసరం ఉంది. ‘చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే అధిగమించి పని చేద్దాం. రాష్ట్ర భవిష్యత్తు కోసమే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి వెళుతున్నామనేది అంతా గుర్తుపెట్టుకోవాలి’ అని అన్నారు.‘జనసేన పార్టీకి కళ్లు, చెవులు క్రియాశీలక కార్యకర్తలే. పార్టీ నిర్ణయాలను అందరితో చర్చించిన తర్వాతే నేను నిర్ణయం తీసుకుంటాను. కేవలం 150 మంది సభ్యులతో మొదలైన జనసేన ప్రస్థానం నేడు 6.50 లక్షల క్రియాశీలక సభ్యులకు చేరింది. ప్రతిరోజూ కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతూ నాదెండ్ల మనోహర్ పార్టీకి వెన్నెముకగా పనిచేస్తున్నారు. ఆయనకు నా ప్రత్యేక ధన్యవాదాలు. వచ్చే ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం పార్టీ విజయం రాష్ట్రానికి కచ్చితంగా ఓ దిశానిర్దేశం చూపేలా ఉండబోతోంది. పార్టీకి సంబంధించిన 12 కమిటీల్లో రాష్ట్ర కార్యవర్గం 200 పైచిలుకు సభ్యులు అయ్యారు. నూతనంగా రాష్ట్ర కార్యవర్గంలో చేరిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు. పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేయాలి’ అని పార్టీ శ్రేణులను కోరారు. ఇంగ్లీష్ భాష నేర్చుకుంటే అద్భుతాలు జరిగితే అమెరికాలో పేదలే ఉండకూడదు. బ్రిటన్, న్యూయార్క్ వంటి దేశాల్లో ఎవరూ రోడ్ల వెంట తిరిగేవారు కాదు. ఐబీ సిలబస్ పెట్టడం వెనుక వేరే కుంభకోణం ఉంది. ఒప్పందం జరిగిన తర్వాత ఏదైనా తేడా వస్తే మనం స్విట్జర్లాండ్‌లో కోర్టుకు వెళ్లి దావా వేయాలి. వీటిపై మంత్రి బొత్స సమాధానం చెప్పాలి. దేశంలో ఐబీ సిలబస్ స్కూళ్లు 1200 మాత్రమే ఉన్నాయి. ఐబీ సిలబస్ వెనక తప్పకుండా స్కాం ఉంది. జనసేన టీడీపీ ప్రభుత్వం వచ్చాక విచారణ జరిపిస్తాం’ అని పవన్ కల్యాణ్ అన్నారు.

# బార్లకు ఆన్ లైన్ లో వేలం..

విజయవాడ, అక్టోబరు 21, :పీవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బార్ లైసెన్స్‌ల జారీకి నోటిఫికేషన్ జారీ అయ్యింది. కొత్త బార్ పాలసీలో భాగంగా 2022-25కు తగిన ఆప్‌సెట్ ప్రైజ్ రాకపోవడంతో 16 బార్లకు లైసెన్స్‌లు మంజూరు చేయలేదు. ఇందులో గ్రేటర్ విశాఖలో రెండు, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఒకటి, కృష్ణా జిల్లాలోని తాడిగడప, పెడన మున్సిపాలిటీల్లో ఒక్కొక్కటి, ఎన్‌టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట, కొండపల్లి మున్సిపాలిటీల్లో ఒక్కొక్కటి, గుంటూరు జిల్లాలోని తెనాలి మున్సిపాలిటీలో 4, పొన్నూరు మున్సిపాలిటీలో 2, బాపట్ల జిల్లాలో చీరాల మున్సిపాలిటీలో ఒకటి, నంద్యాల జిల్లాలోని నంద్యాల మున్సిపాలిటీ, తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట మున్సిపాలిటీలో ఒక్కొక్కటి చొప్పు బార్ల లైసెన్స్‌లు పెండింగ్‌లో ఉన్నాయి.ఈ వేలం, ఆన్ లైన్ లాటరీ విధానంలో బార్లను కేటాయించను న్నారు. ఈ నెల 28న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్ లైన్ లాటరీ విధానంలో కేటాయించేందుకు ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. వీరికి ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి 2025 ఆగస్టు 31 వరకు మద్యం అమ్ముకునేలా 2023-25 గెజిట్ జారీ చేశారు. 50 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలు, నగర పంచాయతీల్లో దరఖాస్తు ఫీజుగా రూ.5 లక్షలు, 50 వేల పైన, ఐదు లక్షల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.7.50 లక్షలు, ఐదు లక్షలు పైబడిన ప్రాంతాల్లో రూ.10 లక్షలు దరఖాస్తు రుసుముగా నిర్ణయించారు. ఇది తిరిగి చెల్లించరని గెజిట్‌లో స్పష్టం చేశారు.ఒక ప్రాంతంలో బార్ లైసెన్స్ దక్కించుకున్న వారిని ఇతర ప్రాంతాల్లో కూడా ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించనుంది. గతంలో బార్ల లైసెన్స్‌లు ఓపెన్ ఆక్షన్ విధానంలో ఒకే రోజు మంజూరు చేసేవారు. తద్వారా మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి ప్రభుత్వ రాబడి తగ్గించే వారు. బిడ్డింగ్‌లో ఎవరు ఎంతకు కోట్ చేశారనేది కూడా గుట్టుగా ఉండటంతో వచ్చిన దాంట్లోనే అత్యధిక మొత్తానికి లైసెన్స్ మంజూరు చేసేవారు. ఒకవేళ అంతకంటే ఎక్కువ మొత్తం కోట్ చేసేందుకు సిద్ధమైనా వ్యవధి లేక ఇతరులకు అవకాశం ఉండేది కాదు. ఈసారి లైసెన్సింగ్ విధానంలో ప్రభుత్వం దీనికి అడ్డుకట్ట వేయబోతోంది. ఒకేరోజు కాకుండా ఎంపిక చేసిన రోజుల్లో ఆయా ప్రాంతాల్లో ఆన్‌లైన్ బిడ్లను ఖరారు చేస్తారు. దీనిపై ఇప్పటికే అధికారులు కసరత్తు చేస్తున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో బార్ల లైసెన్స్ పొందేందుకు వ్యాపారులకు అవకాశం ఇస్తే ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. తద్వారా పోటీతత్వం పెరిగి ప్రభుత్వానికి రాబడి పెరుగుతుందని భావిస్తున్నారు. అత్యధికంగా కోట్ చేసిన వారిని హెచ్1గా ఎంపిక చేసి లైసెన్స్ కేటాయిస్తారు. బార్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని బట్టి వచ్చిన బిడ్లలో పేర్కొన్న మొత్తాల్లో ఎక్కువ కోట్ చేసిన వారికి అవకాశం లభిస్తుంది. ఒకవేళ ఇద్దరు ఒకే మొత్తాన్ని పేర్కొంటే డ్రా తీసి ఒకరికి కేటాయించడం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో అత్యధిక కోట్ చేసిన వారిని హెచ్1గా ఎంపిక చేయడంతో పాటు ఇతర బార్ల లైసెన్స్‌లు కూడా అదే స్థాయిలో కోట్ చేస్తే లైసెన్స్ మంజూరు చేస్తారు.కొద్దిగా అటుఇటుగా ఉండొచ్చని చెపుతున్నారు. అంటే 10 శాతం వరకు మాత్రమే తక్కువ కోట్ చేసేందుకు అనుమతించనున్నట్లు అధికారులు చెపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఎవరు అత్యధికంగా కోట్ చేశారనేది ఇతరులు తెలుసుకునేందుకు ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేస్తున్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 22,అక్టోబరు 2023

# మోదీ హామీలు పేక మేడలు!

కేశూభాయ్ పటేల్ మీద ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకొని గుజరాత్ ముఖ్యమంత్రి పదవిని దొడ్డిదారిన కైవసం చేసుకున్నారు ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ. అనేక కల్పనలు సృష్టించి అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ, సామాజిక పరిస్థితులన్నింటిలో గుజరాత్‌ను మాడల్‌గా ప్రచారం చేయించారు. వాస్తవానికి గుజరాత్ రాష్ట్రంలో ఆయన చెప్పుకుంటున్నంత అభివృద్ధి ఏం జరగలేదని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.నరేంద్ర మోదీ ప్రతి ఏడాది, గణతంత్ర దినోత్సవం లేదా ఇతర సందర్భాలలో అనేక హామీలను గుప్పిస్తారు. కానీ ఆ తర్వాత వాటిని పాతాళంలోకి నెట్టేస్తారు. భారత ప్రధానిగా తొమ్మిదేండ్లుగా కొనసాగుతున్న మోదీ పాలనలో ఏటా ఇచ్చిన హామీలను ఏడాదిలోపు పూర్తి చేస్తామని బాహాటంగా పేర్కొంటారు. కానీ అనేక వేదికల పైన పార్టీ మీటింగుల్లో మీడియా సాక్షిగా ఆయన ఇచ్చిన ఎన్నో హామీలు హామీలుగానే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీని దూషిస్తూ, ద్వేషిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను అనేకసార్లు తప్పుపట్టారు. పాలకులు, అధికారులు కలిసి దేశ సంపదను దోచుకుంటున్నారని, దేశ సంపదను సర్వనాశనం చేశారని, అవినీతి, నిరుద్యోగం పెరుగుతోందని మోదీ అనేకసార్లు ఆరోపించారు. కానీ ఆయన తొమ్మిదేండ్ల పాలన కాలంలో దేశాభివృద్ధి గానీ, జీవన పరిస్థితుల పెరుగుదలగాని జరగలేదు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ధనవంతులకు దోచిపెడుతూ పేద మధ్యతరగతి ప్రజానీకానికి ఎలాంటి సాధికారత సాధించలేదని కమిషన్లు, నివేదికలు చెబుతున్నాయి. తాను ప్రధాని అయిన తర్వాత కాంగ్రెస్ విధానాలనే ఆశ్రయిస్తున్నారు. ఆచరిస్తున్నారు.దేశంలో పేదరిక నిర్మూలన చేయడానికి మరో ఉద్యమాన్ని చేయాలని, అప్పుడే నవభారత నిర్మాణం సాధ్యమవుతుందని 2014లో ఊదరగొట్టారు. అయితే ఇప్పటికీ దేశంలో 40 కోట్ల మందికి పైగా పేదరికంలోనే మగ్గుతున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఇక భారత్‌లో ఉత్పత్తిని పెంచడానికి స్కిల్ ఇన్ ఇండియా, మేక్ ఇన్‌ఇండియా అం టూ మరో నినాదం ఇచ్చారు. స్వదేశీ పరిశ్రమలను ఆదుకోవడాన్ని విస్మరించారు. 2019 అక్టోబర్ 2 గాంధీజీ 150వ జయంతి నాటికి పరిశుభ్ర భారతాన్ని సృష్టిస్తామని గప్పాలకు పోయారు. స్వచ్ఛభారత్ కోసం వేలకోట్ల నిధులను కేటాయించినప్పటికీ పరిశుభ్ర భారతం సాకారం కాలేదు. జన్‌ధన్ ఖాతాల ద్వారా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండేలా చేస్తామన్నారు. దేశంలో ఇప్పటికీ 21 కోట్ల మంది కి బ్యాంకు ఖాతా లేదు. 2015లో నల్లధనంపై పోరు చేస్తామని, ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామన్నారు. అదీ అమలు కాలేదు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో గడ్డు పరిస్థితుల్లో 49 శాతం కంపెనీలు మూతపడే దశలోకి చేరాయి. నిరుద్యోగులకు ఉపాధి కోసం సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోదీ దాన్ని ఇప్పటివరకు అమలు చేయకపోవడం, నిరుద్యోగ యువతను బాధిస్తున్నది. ప్రతి ఇంటికి నల్ల, తాగునీరు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదు. ఇప్పటికీ 50 శాతం ఇండ్లకు నల్ల కలెక్షన్ లేదు. 70 శాతం ఇండ్లకు సురక్షిత తాగునీరు అందట్లే దు. ప్రతి గ్రామానికి విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పినా ఇప్పటివరకు ఆచరణలో లేదు. 13 శాతం ఇండ్లకు ఇంకా కరెంటు లేదు.ప్రతి పేదింటికి గ్యాస్ కనెక్షన్ అన్నారు. ఇప్పటికీ గ్యాస్ అందని పేదలు ఎంతోమంది ఉన్నారు. ఉన్న గ్యాస్ ధరను రెండింతలకు పైగా పెంచారు .దేశంలో అవినీతి పెచ్చు మీరిందని నల్లధనం పెరిగిందని దానిని వెనుకకు రప్పిస్తానని చెప్పి 2016లో పెద్ద నోట్లను రద్దు చేశారు. దేశంలో దోచి, విదేశాల్లో దాస్తున్న అక్రమార్కులను వదలబోమని, అది దేశ అభివృద్ధికి గొడ్డలి పెట్టని ప్రగల్భాలు పలికిన మోదీ హయాంలోనే బ్యాంకులకు వేలకోట్లు ఎగనామం పెట్టిన విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, మేహుల్ చోక్సీ లాంటి మోసగాళ్లు విదేశాలకు పారిపోయారు. బ్యాంకు ల నుంచి కార్పొరేట్లు తీసుకున్న రూ.15 లక్షల కోట్ల రుణాలను కేంద్రం మాఫీ చేసింది.2018లో జీఎస్టీ వంటి సంస్కరణలతో భారత్ పరుగు పెడుతుందని మోదీ చెప్పారు. గృహ, నిత్యావసర వస్తువుల పైన 5,6, శాతం ఉన్న పన్నులను 12,18 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారు. అదే సమయంలో కరోనా దెబ్బ. కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలలేమితో గడిచిన తొమ్మిదేండ్లుగా లక్షలాది చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు మూతపడ్డాయి, కోట్లాదిమంది కార్మికులు ఆకలితో అలమటించారు. దీనికి ప్రభుత్వం ముందు చూపు లేకపోవడమే కారణమని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. 2022 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మా రుస్తానన్న ప్రధాని 2022 పంద్రాగస్టునాడు ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి తన ప్రసంగంలో 2047 నాటికి అభివృద్ధి చెందుతుందని చెప్పిన మాటే మళ్లీ చెప్పారు. 2014 లో డాలర్ విలువ 58. 40 ఉంటే 2023లో 83.18కి దిగజారింది.మోదీ హయాంలో రూపాయి విలువ పెరగలేదు. నల్ల డబ్బు తిరిగి రాలేదు. జీవన ప్రమాణాలు పెరుగలేదు. అవినీతి ఆగలేదు. యువతకు ఉపాధి దొరకలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు. అనుకున్న లక్ష్యాలను సాధించలేదు. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. దీన్ని కప్పిపుచ్చుకోవడానికి వివిధ దేశాలకు సంబంధించిన జీ 20 సమావేశాన్ని దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించారు.1971లో దేశ జనాభా 54.7 కోట్లు ఉన్నప్పుడు అత్యంత పెద్ద శాఖ అయినా రైల్వేలో ఉద్యోగులు 13.7 లక్షలు. మరి ఇప్పుడు జనాభాకు తగ్గట్టుగానే ఉద్యోగాలు పెరుగాలి, కానీ 2023లో దేశ జనాభా 142 కోట్లకు పెరిగింది. కానీ రైల్వే ఉద్యోగులు మాత్రం 11.7 లక్షలకు తగ్గారు. ఇంకా కేంద్ర ప్రభుత్వ శాఖల్లో కోట్లాది ఉద్యోగాలు ఖాళీగానే ఉన్నాయి. జీ-20 దేశాల ప్రతినిధుల సమావేశం కోసం ఢిల్లీలోని పేదల గుడిసెల ను ఎందుకు కూల్చినట్టు? వాటిని కనబడకుం డా గ్రీన్ కార్పెట్లు, మోదీ కటౌట్లతో ఎందుకు కప్పేసినట్టు? ఇవేకాదు మణిపూర్, హర్యానాలో గొడవలు జరుగుతున్నా ఉదాసీనత వహించడం దేనికి సంకేతం? మోదీ సమా ధానం చెప్పాల్సిందే.

# "నిష్కళంక పీపుల్స్ కలెక్టర్ శంకరన్"

## 91వ జయంతి అక్షరనివాళి

ఆధునిక భారత సమాజ నిర్మాణానికి సంస్కర్తలు, త్యాగధను లెందరో భాగస్వాములైనారు, చరిత్రలో మరీ హీనంగా, దీనంగా, సాంఘిక దురాచారాల పేరిట మనుషుల మధ్య గీసిన అంతరాల నిర్మూలన కోసం, ఎందరో భిన్న వర్గాలేకాక, ఛాందస కుటుంబాల నుండీ కూడా మానవతా వాదులు, సంస్కర్తలు ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు. వారిలో ఎస్.ఆర్.శంకరన్ ఒకరు. ప్రత్యేకంగా చెప్పాలంటే, వీరు సద్బ్రాహ్మణ, తమిళ కుటుంబంలో జన్మించి, ఐ.ఏ.ఎస్. కు ఎంపికై, అట్టడుగు వర్గాల విద్యా,సాంఘిక అభివృద్ధి కోసం పరితపించి, చివరికి తాను బ్రహ్మచారిగానే ఉండి, స్వంత ఇల్లు కూడా లేకుండా, ఎంతో నిరాడంబరంగా జీవించాడు. వారికోసం తన జీవితం అంకితం చేసిన సర్వోత్తమ అధికారి వీరి 91వ జన్మదినం సందర్భంగా వీరు చేసిన విధులు, త్యాగాలు, సంస్కరణలు ఒక్కసారి గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పిద్దాం..ఎస్ ఆర్ శంకరన్ గారు పుట్టింది ,1934 అక్టోబర్ 22న తంజావూరులో తమిళ బ్రాహ్మణ కుటుంబంలో. కామర్స్ డిగ్రీ పూర్తి చేశాక 1956 లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ లో చేరి, అందులో లెక్చరర్ గా పనిచేసారు. 1959లో కర్నూలు జిల్లా నంద్యాల సబ్ కలెక్టర్ గా, నెల్లూర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, ఆదిలాబాద్, ఖమ్మం, జిల్లాల కలెక్టర్ గా పనిచేసారు. శంకరన్ గారు నిర్వహించిన బాధ్యతలు, అందించిన సేవలు :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా దళిత, ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధికి బాటలు వేసే అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఒక్క ఏడాదిలోనే 120కి పైగా జీవోలు జారీ చేసి, అప్పటి హరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖను సాంఘిక సంక్షేమశాఖగా మార్చడానికి సంబంధించిన జీవో కూడా ఒకటి. సమీకృత ఆదివాసీ అభివృద్ధి సంస్థ (ఐటీడిఏ) లను ఏర్పాటు చేయడంలో, గిరిజన ఉప ప్రణాళికలను ప్రవేశ పెట్టడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. 1984లో బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేసి వాటిని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక అంశాలలోరాణించటానికి తగిన విధానాలు రూపొందించారు. ఐఏఎస్ అధికారులు సమాజంలోని అట్టడుగువర్గాల ప్రజలకు ఏ స్థాయిలో సేవచేసి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చో ప్రత్యక్షంగా ఆచరించి చూపించిన మహనీయుడు. రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, ప్రభుత్వ పాలనా విభాగాలేవైనా సరే వారి ప్రథమ కర్తవ్యం అణగారిన వర్గాల సమస్యల పరిష్కారమే



అని నమ్మి ఆచరించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల బాగుకోసం అహర్నిశలు కృషి చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాలనా వ్యవస్థను పరుగులు పెట్టించిన ఘనత ఆయనదే.

1971-73 మధ్యకాలంలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా ఉన్న కుమార మంగళం వద్ద స్పెషల్ అసిస్టెంట్ సెక్రటరీగా బొగ్గు గనులను జాతీయం చేయటంలో వీరి పాత్ర అత్యంత కీలకమైనది. బొగ్గుగని కార్మికులను బానిసలుగా చూస్తున్న స్థితిలో వారికి రాజ్యాంగ పరమైన హక్కులను కల్పించడంలో 1976లో వచ్చిన వెట్టిచాకిరీ నిషేధ చట్టం వీరి కృషి ఫలితమే. త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అక్కడ కేంద్ర పారా మిలటరీ దళాల అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు తన శక్తి మేర ప్రయత్నం చేశారు. తాను పని చేసిన ప్రతిచోట ప్రజలు ఆయనను 'ఐఏఎస్ గాంధీ' అని పిలిచేవారు.

పదవీ విరమణ అనంతరం తనకు వచ్చిన పెన్షన్ కూడా పేద ఎస్‌సి, ఎస్‌టీ విద్యార్థుల చదువుల కోసం ఖర్చు పెట్టేవారు. అట్లాగే, పదవీ విరమణ అనంతరం, ప్రభుత్వానికి నక్సలైట్లకు మధ్య జరిగిన పోరులో ప్రాణాలు కోల్పోతున్న ప్రజల కోసం మానవతా దృక్పథంతో మేధావులతో కూడిన 'పౌర స్పందన వేదికను ' ఏర్పాటు చేశారు.

దేశచరిత్రలోనే దీనిని ఒక అరుదైన సంఘటనగా అభివర్ణించవచ్చు.దళిత, మానవ హక్కుల కార్యకర్త బెజవాడ విల్సన్‌తో కలిసి 'సఫాయి కర్మచారి అందోళన్ ' అనే సంస్థను స్థాపించి, పాకీ పనివారి విముక్తి కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహించి, ప్రభుత్వం వారి సంక్షేమం మీద దృష్టి సారించేలా చేశారు. ఆ ఉద్యమం వల్ల ఎంతోమంది చేతితో మలం ఎత్తే అమానవీయ విధుల నుంచి విముక్తి పొందారు. ఆ సంస్థకు మార్గదర్శకుడిగా పనిచేశాడు. 'ప్రజల ఐఏఎస్ అధికారి' గా మహోన్నత మానవతా వాదిగా శంకరన్ నిలిచారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా సర్వీస్ నుండి పదవీ విరమణ పొంది, కేంద్ర ప్రభుత్వానికి మారారు, ఈ కాలంలో, 1985 నాటి కారంచేడు ఊచకోత బాధితుల పునరావాసం కోసం పనిచేశాడు, 1997లో 'కన్సర్న్ సిటిజన్స్ కమిటీ' పేరుతో ఒక సామాజిక వేదికను నిర్వహించాడు, ఇది తిరుగుబాటు దారుల బూటకపు ఎన్‌కౌంటర్ హత్యలను నిరసిస్తూ మిలిటెన్సీని నిరసించింది. తిరుగుబాటుదారులు ఆహార భద్రతపై 2003లో భారత సర్వోన్నత న్యాయస్థానం కమీషనర్‌గా నియమిం చబడ్డారు, అక్కడ రెండేళ్లు పనిచేశాడు. ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వచ్చిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం 2004లో తీవ్రవాదులతో శాంతిచర్చల కోసం ఆయనను ప్రధాన సంధానకర్తగా నియమించింది. వీరు, ప్రభుత్వం మరియు తీవ్రవాదుల మధ్య రెండు రౌండ్ల చర్చలకు మధ్యవర్తిత్వం వహించారు, అయితే ప్రభుత్వం పూర్తి నిరాయుధీకరణకు పట్టుబట్టడంతో చర్చలు ఫలవంతం కాలేదుబీ అయితే, దేశంలోనే మావోయిస్టులు ప్రభుత్వంతో చర్చలకు అంగీకరించిన మొట్టమొదటి సంఘటన ఇది. మాలావత్ పూర్ణ అనే గిరిజన యువతి, ఆనంద్ లు కలిసి, మే 2014 లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అతిచిన్న వయస్కులుగా అధిరోహించి, వీరు బి.ఆర్.అంబేద్కర్ మరియు శంకరన్ లు చేసిన సేవలకు గౌరవ సూచకంగా వారి ఛాయాచిత్రాన్ని అక్కడ నెలకొల్పారు. విక్రమసింహపురి విశ్వవిద్యాలయం వీరి గౌరవార్థం సాంఘిక సంక్షేమ శాఖలో 'ఉత్తమ అవుట్ గోయింగ్' విద్యార్థికి 'ఎస్సార్ శంకరన్ గోల్డ్ మెడల్ వార్షిక అవార్డు'ను ఏర్పాటుచేశారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ లో రూరల్ లేబర్‌పై చైర్-ప్రొఫెసర్‌షిప్ కు 'ఎస్ఆర్ శంకరన్ చైర్' గా పేరు పెట్టారు. ఆధార్ బయోమెట్రిక్ సిస్టమ్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రచారంలో విఆర్ కృష్ణయ్యర్‌తో కలిసి పాల్గొన్నారు,ఈవిధానం యొక్క ప్రయోజనాన్ని నిర్ధారించి మరియు పద్ధతిని పూర్తిగా ప్రజలకు వివరించిన తర్వాతే అమలు చేయాలని పేర్కొన్నారు. ఒకసారి లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, ముస్సోరీకి అధిపతిగా ఎంపికయ్యారు, ఇది ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఆఫీసర్లకు శిక్షణసంస్థ, అయితే ఈసంస్థలో నిజాయితీ అధికారిగా శంకరన్ తన ఆదర్శాలను ప్రచారం చేస్తారనే భయంతో ఆ ఎంపిక రద్దు చేశారు. చివరిగా హైదరాబాద్‌లో 2010 అక్టోబర్ 7న, శంకరన్ 75 ఏళ్ళ వయస్సులో గుండెపోటుతో మరణించారు. అతని మేనకోడలు వేలాది మంది ప్రజల సమక్షంలో అంత్యక్రియల చితిని వెలిగించారు. వీరు మరణించిన ఒక సంవత్సరం తర్వాత, 2011లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది, ఒక సివిల్ సర్వెంట్‌కు ప్రభుత్వం విగ్రహం ఏర్పాటు చేసి సత్కరించటం ఇదే మొదటి సారి. సమాజానికి ఆయన చేసిన సేవలకు 2005లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ ప్రకటించింది. (కానీ తిరస్కరించారు).ఒక సందేశం : ప్రస్తుత సమాజంలో కొందరు ఉన్నతాధికారులు విధి నిర్వహణలో ఎన్నో ఆరోపణలు, మరెన్నో అవినీతి మరకలతో మచ్చ తెస్తున్నారు. నిజానికి శంకరన్ గారి జీవితాన్ని గనుక ఇటు విద్యార్థులకు, అటు సివిల్ సర్వీస్ లో శిక్షణపొందే వారికి, ఒక పాఠంగా బోధిస్తే, ఎంతో స్ఫూర్తికల్గిస్తూ వారిలో సత్ప్రవర్తనకు అవకాశం ఉంటుంది. మరీ ముఖ్యంగా రాజ్యాంగ ఫలాలు అందుకున్న ఆయావర్గాలకు చెందిన అధికారులు, ఉన్నత ఉద్యోగులు శంకరన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, తమ వర్గాల సామాజిక అభ్యున్నతి కోసం 'పేబ్యాక్ టు సొసైటీ ' పేర అంకిత భావంతో పనిచేస్తే సమాజం మరెంతగానో అభివృద్ధి చెందుతుంది. శంకరన్ గారు నిరుపేదల సేవే సిసలైన ప్రజాపాలన అని నిరూపించి కోట్లాది మంది దళిత ఆదివాసీ జీవితాల్లో వెలుగులు నింపిన అసలు సిసలు ప్రజాసేవకుడు, అధికారి ఐఏఎస్ శంకరన్ గారు, వీరు గొప్ప సాంఘిక సంస్కర్త, నిజమైన ఆదర్శవాది. వీరిసేవలు చిరస్మరణీయం!!

**దాసన్నగారి కృష్ణమూర్తి**

# పెన్షన్ హక్కు..

ఇటీవల కాలంలో దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైన అంశాల్లో పెన్షన్ కూడా ఒకటి. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రుద్దుతున్న నూతన పెన్షన్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతంగా గడవ వలసిన జీవితాలు ఈ విధానంతో ప్రశ్నార్థకంగా మారుతుండటవే దీనికి కారణం. శక్తియుక్తులన్నీ ఉద్యోగులుగా ఖర్చు చేసిన తరువాత, మిగిలిన జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి ఉద్దేశించిందే పెన్షన్! అయితే, అటువంటి పరిస్థితి నిజంగా ఉందా అంటే లేదు అన్నదే సమాధానం. అనేక రంగాల మాదిరే ఈ విషయంలోనూ మనదేశానిది అథమస్థానమే.అమెరికాకు చెందిన కన్సల్టింగ్ కంపెనీ మెర్సర్, స్వచ్ఛంద సంస్థ సిఎఫ్ఎ ఇన్‌స్టిట్యూట్ కలిసి సంయుక్తంగా విడుదల చేసిన తాజా ప్రపంచ పెన్షన్ సూచీ (2023)లో భారతదేశ స్థానం చివరి నుండి మూడవది ! మొత్తం 47 దేశాల్లో ఆ సంస్థ సర్వే నిర్వహించగా భారత్ 45వ స్థానంలో నిలిచింది. 2022 లో 44 దేశాలకుగాను మన దేశం 41 వ స్థానంలో నిలిచింది. అంటే గత ఏడాదితో పోల్చినా మన స్థానం మరింత దిగజారిందన్నమాట. ఇదీ సీనియర్ సిటిజన్లకు మనం ఇస్తున్న గౌరవం! ఈ వాస్తవాన్ని గుర్తించి, మెరుగైన విధానాన్ని రూపొందించడానికి మన పాలకులు సిద్ధపడకపోవడమే విచారకరం. ప్రపంచ ఆకలి సూచీ రిపోర్టును తిరస్కరించినట్టే దీనిని కూడా మోడీ ప్రభుత్వం తిరస్కరించింది. 2021లో పెన్షన్ సూచీలో భారత్ చివరిస్థానంలో నిలవడంతో



పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చింది. దీనిపై వివరణ ఇచ్చిన ప్రభుత్వం ఆ సూచికలో విశ్వసనీయ సమాచారం లేదని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోలేదని ప్రకటించింది. ఆ తరువాతైనా పెన్షన్ విధానంలో మెరుగైన మార్పులు తీసుకువచ్చిందా అంటే అదీ లేదు. ఏటికేడాది దిగదిడుపే ! నిజానికి, మెర్సర్-సిఎఫ్ఎ ఇన్‌స్టిట్యూట్ గత పదిహేను సంవత్సరాలుగా విడుదల చేస్తున్న గ్లోబల్ పెన్షన్ ఇండెక్స్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది.తాజా సర్వేను 64 శాతం ప్రపంచ జనాభాకు ప్రాతినిధ్యం వహించేలా 47 దేశాల్లో ఈ సర్వే జరిగింది. ఆ దేశాల్లోని పెన్షన్ విధానాలను సమగ్రంగా అధ్యయనం చేయడంతో పాటు, 50 అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సర్వేలో 85 పాయింట్లతో నెదర్లాండ్స్ మొట్టమొదటి స్థానంలో నిలవగా, 83.5 పాయింట్లతో ఐస్‌ల్యాండ్ రెండవ స్థానంలో, 81.3 పాయింట్లతో డెన్మార్క్ మూడవ స్థానంలో నిలిచాయి. 45వ స్థానంలో నిలిచిన భారత్‌కు 45.9 పాయింట్లు దక్కగా, 42.3 పాయింట్లతో అర్జెంటీనా చిట్టచివరన నిలిచింది. అమెరికాతో పాటు మధ్యస్థంగా ఉన్న అనేక దేశాలు తీసుకురావాల్సిన మార్పులను పేర్కొన్న నివేదిక, చైనా, కొరియా, సింగపూర్, జపాన్ వంటి దేశాలు మెరుగైన విధానాలను అమలు చేస్తున్నాయని తెలిపింది. అదే సమయంలో భారత్ పనితీరుపై అది పెదవి విరిచింది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా దుర్భరమౌతున్న బతుకులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన ప్రమాణాల్లో వస్తున్న మార్పులు, అంతకంతకు భారమౌతున్న వైద్య ఖర్చుల తీరును ప్రస్తావించిన నివేదిక వీటిని తట్టుకునే విధంగా పెన్షన్ విధానాలను రూపొందించాలని ప్రపంచ దేశాలకు సూచించింది. మెరుగైన పెన్షన్ విధానం కోసం దేశంలోనూ, ప్రత్యేకించి మన రాష్ట్రంలోనూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సాగిస్తున్న పోరాటాన్ని ఈ నేపథ్యంలోనే చూడాలి. ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఉద్యోగ విరమణ అనంతరం గౌరవ ప్రదమైన జీవితం కోసం పాత పెన్షన్ విధానం కావాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి భిన్నంగా కంట్రిబ్యూషన్ విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జిపిఎస్‌ను వీరు తిరస్కరిస్తున్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం అమలు చేస్తుండగా, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సాధ్యం కాదని, ఖజానాపై పెను భారం పడుతుందని చెబుతుండటం విచిత్రం! ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ మొండి వైఖరికి నిరసనగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమైనాయి. క్షేత్రస్థాయికి పోరాటాన్ని తీసుకుపోవడంలో భాగంగా జిల్లా, మండల స్థాయిల్లోనూ దీక్షలు చేపట్టనున్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న పార్టీకే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఉపాధ్యాయ నేతలు ఇచ్చిన పిలుపు అత్యంత సముచితమైనది. గౌరవప్రదమైన పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు. ఉద్యోగుల హక్కు! అని నినదిస్తూ ఇటీవల ఢిల్లీలో భారీ ర్యాలీ జరిగింది. రాష్ట్రంలోనూ అంచెలంచెలుగా ఈ పోరాటం విస్తృతమౌతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలి.

# రిలాక్స్ మూడ్ లో టీడీపీ సీనియర్లు



కాకినాడ, అక్టోబరు 21, :పొత్తు ఉంటుందని పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటన.. టీడీపీ నేతల్లో మాంచి ఊపు తెచ్చింది. చంద్రబాబు అరెస్ట్‌తో డీలా పడిపోయిన పార్టీకి ఓ విధంగా పవన్ తన పొత్తు ప్రకటనతో బూస్టప్ ఇచ్చారనే చెప్పాలి. ఇదే సందర్భంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని కొందరు నేతల్లో గుబులు పెరుగుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో గోదావరి జిల్లాల్లో జనసేన ఎక్కువ సీట్లు అడిగితే?. చంద్రబాబు కూడా కాదనలేక ఇచ్చేస్తే?. మా పరిస్థితేంటన్నది వారి ఆందోళన. తెలుగుదేశం నేతల్లో ఇదొక రకమైతే? ఇంకో కేటగిరీ వేరే ఉందట. జనసేనతో పొత్తు కుదిరిందనే క్లారిటీ రాగానే? వాళ్ళలో టెన్షన్ పటాపంచలైపోయి? ఫుల్ ఫ్రీ అయిపోయారట. ఇక పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు. అసలు ప్రచారానికి వెళ్లకున్నా? లేదంటే, జస్ట్ ఓసారి అలా రౌండ్ కొట్టేసి వచ్చినా చాలు అసెంబ్లీ మైక్ పట్టుకుని అధ్యక్షా అనొచ్చని ఊహల్లో తేలిపోతున్నారట. ఇంకా చెప్పాలంటే అసలు నామినేషన్ వేసి తడి గుడ్డేసుకుని కూర్చోవచ్చంటూ రిలాక్స్ మోడ్‌లోకి వెళ్ళిపోయారట. జనసేనతో పొత్తు కుదిరినా?. మాకున్న సీనియారిటీ, టీడీపీ అధినాయకత్వం దగ్గరున్న పలుకుబడి దృష్ట్యా? సీటుకేం ఇబ్బంది ఉండదనే భావనతో ఉన్నారు కొందరు సీనియర్ నేతలు. అలా టిక్కెట్ వస్తుంది?. టీడీపీ, జనసేన బలంతో ఈజీగా గెలిచేస్తాం? ఇక కష్టపడటం, డబ్బులు ఖర్చు పెట్టుకోవడం ఎందుకనుకుంటూ? చివరికి పార్టీ కార్యక్రమాలతో కూడా సంబంధం లేనట్టుగా?. హాయిగా కాలు మీద కాలేసుకుని కాలక్షేపం చేసేస్తున్నారట. ఇటీవల ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సీఎం పర్యటన చేసినా?. అస్సలు పట్టించుకోలేదట సదరు నాయకులు. తమ జిల్లాకు సీఎం వచ్చారు.. ఆయనేం కామెంట్లు చేస్తారు..? దానికి మనమేం కౌంటర్ వేయాలన్న ధ్యాసే లేకుండా అదో మాదిరిగా వ్యవహరించారట ముందస్తు గెలుపు కలల్లో మునిగిపోయిన టీడీపీ సీనియర్ నాయకులు. ఈ వ్యవహారశైలి మిగిలిన నేతలతో పాటు పార్టీ ముఖ్యులకు మంటపుట్టిస్తోందట. వీళ్ళని చూసి అంతా ఇలాగే అనుకుంటే ? పరిస్థితి ఏమైపోతుంది? పుట్టి మునగదా అని తలలు కొట్టుకుంటున్నారట. జనసేనతో పొత్తు కుదిరినంత మాత్రాన.. పార్టీ పరంగా మనం చేయాల్సిన కార్యక్రమాలను చేయకుండా, ప్రజల్లోకి వెళ్లకుండా ఇంట్లో కూర్చుంటే గెలిచేస్తామా అని మండిపడుతున్నారట ముఖ్య నేతలు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు కదా? అలాంటప్పుడు ఈ వ్యవహార శైలితో బయటికి తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. ఓవరాక్షన్ చేస్తే? ఓడించడానికి కూడా జనం వెనుకాడబోరన్న వాస్తవాన్ని గుర్తెరిగి మసలుకుంటే మంచిదంటూ సదరు నేతలకు స్వీట్ వార్నింగ్ ఇస్తున్నారట టీడీపీ మిగతా నేతలు. ఈ తరహాలో ఓవర్ కాన్ఫిడెన్స్‌తో ఉన్న నేతల వ్యవహార శైలిని కొందరు పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. ప్రస్తుతం చంద్రబాబు అరెస్ట్.. న్యాయపోరాటం వంటి వాటిల్లో అగ్రనేతలు బిజీగా ఉండడంతో? కొన్నాళ్లు ఆగండి తర్వాత వాళ్ళ సంగతి చూద్దామని వాయిదా వేసినట్టు తెలిసింది. హడావిడి తగ్గి రొటీన్‌లో పడ్డాక ఓవర్ కాన్ఫిడెన్స్ లీడర్లకు చాకిరేవు పెట్టే అవకాశం ఉందంటున్నారు.

# యస్టియూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆక్రందన దీక్ష




పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా నరసరావుపేట లోగాంధీ పార్క్ వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి యూ చంద్రజిత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండు లక్షల మంది ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నటువంటి 800 కోట్ల ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నమని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె కోటేశ్వర రావు. రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్ యం సుభాని.రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర బాబు.రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన టువంటి ఆర్థిక బకాయిలు ఆర్జిత సెలవు బకాయిలు, జీవిత బీమా బకాయిలు, భవిష్యనిధి బకాయిలు, కరువు భత్యము బకాయిలు, మరియు 11వ పిఆర్సి బకాయలు దాదాపు 1500 కోట్లకు పైగా ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందనిఅన్నారు. ఇవేగాక సిపిఎస్ ఉపాధ్యాయుల మ్యాచింగ్ గ్రాంట్ 500 కోట్లు, సిపిఎస్ ఉపాధ్యాయుల నుంచి సేకరించిన కాంట్రిబ్యూషన్ 500 కోట్లు, ఇంతవరకు ఎన్ఎస్డిఎల్ కంపెనీకి జమ కాలేదని, దసరా పండుగ కానుకగా ఒక విడత కరువు భత్యం చెల్లిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదనిఅన్నారు. 2019 పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానము పునరుద్ధరణ చేస్తామన్న హామీ నెరవేరకపోగా జిపిఎస్ పేరుతో కొత్త నాటకానికి తెర తీశారని అన్నారు. జీవో నెంబర్ 117 మరియు, 3,4,5 తరగతుల విలీనం తో పాఠశాల విద్యను నిర్వీర్యం చేశారని, చివరికి ప్రతినెల 1వ తేదీ చెల్లించాల్సిన జీతం కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అత్యున్నత నిర్ణాయక మండలి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో ఇచ్చిన హామీలు సైతం అమలు కావడం లేదని, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఎన్ని పర్యాయాలు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, అందుకే ఈరోజు రాష్ట్రంలోని 26 జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఆక్రందన దీక్షల పేరుతో నిరసన కార్యక్రమాలు చేయడంతో ప్రభుత్వం పై ఉపాధ్యాయు తిరుగుబాటు ప్రారంభించామని అన్నారు. ఈ దీక్ష కు ఏఐటీయూసీ పల్నాడు జిల్లా నాయకులు కాసా రాంబాబు.. వైదన వెంకట్.నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అర్ సెల్వరాజ్ మద్దతు తెలిపారు.పల్నాడు జిల్లా లోని అన్ని పట్టణ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏరియా కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ ఏమండీ. భీష్మారవు.వినుకొండ అక్కయ్య సాతులూరి. రాఘవ.తూమాటి శరత్..రామకోటయ్య ఆంజనేయులు.అనంతరామయ్య. షేక్. సిలార్ రామలింగయ్య 150మందికి పైగా టీచర్లు పాల్గొన్నారు.

# బాబు పాలనలో మహిళలే...మహారాణులు..



ఎర్రావారిపాలెం, (ప్రజాపాలన ప్రతినిధి):: అక్టోబర్ 21: "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని"బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టిన పులివర్తి సుధా రెడ్డికి టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలుకుతూ జయ జయ ధ్వనులతో ప్రచార కార్యక్రమాన్ని హోరెత్తించారు.నారా చంద్రబాబు నాయుడు పాలనలో మహిళలే మహారాణులుగా రాణించారంటూ తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. ముందుగా పులివర్తి సుధా రెడ్డికి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు టపాకాయలు పేలుస్తూ గ్రామంలోకి ఘన స్వాగతం పలికారు. శనివారం పులివర్తి సుధారెడ్డి ఎర్రవారిపాలెం మండలంలోని నెరబైలు పంచాయతీలో "బాబుతో నేను" అనే నినాదంతో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టబోయే అధికార ప్రభుత్వంలో మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు, ఆర్టిసి బస్సు లో ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రతి నెలకు 1500 రూపాయలు ఆర్థిక చేయూతగాను, ప్రతి బిడ్డ చదువుకు అమ్మకు వందనం పేరిట ఆర్థిక సహాయాన్ని అందించడం, పూర్ టూ రిచ్ వంటి ఆదరణ పథకాలతో ప్రతి ఇంటా ఆర్థిక వెలుగులు విరబూస్తాయని ఆమె తెలిపారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో టిడిపి ఘన విజయం సాధిస్తుందని ఆమె తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టిడిపికి వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేకనే రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని ముమ్మాటికీ ఇది రాజకీయ కుట్రేనని ఆమె ప్రజలకు విన్నవించారు. కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించే ఈ ఎన్నికలకు ప్రజల మద్దతు టిడిపి పార్టీ కే ఉండాలని కోరుతూ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నానికి ఒక అవకాశం ఇవ్వాలని ఆమె ఇంటింటా ప్రచారం చేయడంతో ప్రజలు స్వచ్ఛందంగా తమ సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు తెలిపారు. మీ కష్టసుఖాలల్లో తోడు నీడగా ఉంటానని ఆమె హామీ ఇవ్వడంతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నిండుకుంది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో నీటి ఎద్దడి

గుంటూరు, అక్టోబరు 21, : ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రాజెక్ట్ లు కూడా పూర్తి స్థాయిలో నిండలేదు. దీంతో సాగు నీటి కష్టాలు రైతులకు ప్రారంభమయ్యాయి. విత్తనం నాటిన దగ్గర నుండే నీటి కష్టాలు మొదలయ్యాయి. అయితే వ్యవసాయం తప్ప మరొకటి చేతగాని అన్నదాతలు అటు వాన దేవుడిపై భారం వేసి పంటలు సాగు చేయడం మొదలె పెట్టారు. అయితే ప్రభుత్వం కూడా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కింద వరి సాగు చేయవద్దని ఇప్పటికే ప్రకటించింది. కేవలం ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని సూచించింది. అయితే వరి వేయడం వదులుకున్న రైతులు మిర్చిని సాగు చేస్తున్నారు. గత రెండేళ్లలో మిర్చి ధరలు బాగుండటంతో రైతులు దిగుబడి తగ్గినా ధర భాగుంటే ఎంతో కొంత మేర ఆదాయం చేతికొస్తుందన్న ఆశతో మిర్చిని వేశారు.గత కొన్ని రోజులుగా పల్నాడు ప్రాంతంలో వాన దేవుడు ముఖం చాటేశాడు. మొక్కలు నాటిన తర్వాత వర్షాలు లేకపోవడం మరొకవైపు సాగర్ కాలువలు రాకపోవడంతో సాగు నీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు అనేక కష్టాలు పడుతున్నారు. పల్నాడు జిల్లా బెల్లంకొండలో సాంబయ్య అనే రైతు మిర్చి పంటను కాపాడుకునేందకు చేసిన ప్రయత్నం సాగు నీటికి ఎంత కొరత ఏర్పడిందో అర్ధమవుతుంది. సమయానికి బోరు నుండి కూడా నీరు పొలానికి పెట్టలేకపోవడంతో పంట ఎండి పోతుంది. దీంతో ఆ మొక్కలను బ్రతికించుకునేందుకు సాంబయ్య మరొక మహిళ రెండు బిందెలతో నీటిని తీసుకొని ఒక్కో గ్లాసు నీళ్లను ప్రతి మొక్కకు పోస్తున్నారు. ఇది ఒక్క సాంబయ్య పరిస్థితే కాదు రైతులు బోర్ల కింద సాగు చేస్తున్నా సకాలంలో తమ వంతు రావడం లేదు. దీంతో ముందుగా మొక్కలను కాపాడుకునేందుకు గ్లాసులతో నీటిని పోస్తున్న పరిస్థితి కనిపిస్తుంది.ప్రభుత్వం ఆరుతడులకు నీటిని ఇస్తానని చెప్పడంతోనే మిర్చి సాగు చేశామని రైతులు అంటున్నారు. ప్రస్తుతం ఇంకా సాగర్ కాలువల పరిధిలో సాగునీటిని విడుదల చేయడం లేదు. వచ్చే నెలలోనైనా సాగు నీటిని విడుదల చేస్తే అప్పటి వరకూ పంటలను రక్షించుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని రైతులు అంటున్నారు. రైతులు సాగు నీటి కోసం పడుతున్న కష్టాలు చూసి స్థానికులు కంటనీరు పెడుతున్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే తలమానికం

**వైఎస్సార్ సిపి ఇంచార్జి కరణం వెంకటేష్**

**ఆరు కోట్ల మందికి వైద్య పరీక్షలు చేసి నూతన రికార్డు**

**ముఖ్యమంత్రి జగన్‌తో కలిసి ప్రజాసేవ చేసే అవకాశం అదృష్టంగా భావిస్తున్నా**





వేటపాలెం, అక్టోబర్ 21, ప్రజాపాలన : ఆరుకోట్ల మందికి వైద్య పరీక్షలు చేసి, నూతన రికార్డు సృష్టించి, దేశానికే సంక్షేమ పథకాల అమలు లో, ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో కలిసి, ప్రజా సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని, వైసిపి ఇన్చార్జ్ గా ఉండటం గర్వంగా ఉందని, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు అన్నారు. వేటపాలెం మండలం దేశాయి పేట పంచాయతీ కార్యాలయంలో, ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో, ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ, ఆరో గ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా, దూసుకుపోతున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం, దేశానికే తలమానికం అని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యా ప్తంగా 6 కోట్లమందికి పైగా, ఉచిత వైద్య పరీక్షలు చేయించి, సరికొత్త రికార్డును ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి సృష్టించారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా, వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజల కు వైద్య పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ, 7 కీలక వైద్య పరీక్షలు చేసి,అనారోగ్య సమస్యలు ఉంటే, వైద్య సహాయానికి సూచనలు ఇస్తున్నారన్నారు. సెప్టెంబర్ 30వ తేదీ నుంచి, రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల వారీగా, 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలు నిర్వహించి, చికిత్స అందించటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన మొత్తం శిబిరాలు 8625 కాగా, శిబిరాలకు హాజరైనవారు 38.8 లక్షల మంది అని, ఉచితంగా వైద్యులను సంప్రదించిన వారు 36.9 లక్షల మంది అని, ఇంటి వద్దే రాపిడ్ పరీక్షలు 6.07 కోట్లమందికి పైగా నిర్వహించా రన్నారు. ఇప్పటి వరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నవారు 3.59 కోట్ల మందికి పైగా ఉన్నారన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వ హించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతమయ్యేందుకు, కృషి చేసి న వైద్య సిబ్బందికి, వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి, నాయకులకు, కార్యకర్తలకు, చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి వేటపాలెం మండలం పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఆర్బికే చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జేసిఎస్ మండల ఇన్చార్జ్ లేళ్ల శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.


















# అట్టహాసంగా ఇక్కుర్తి గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం..

## నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట మండలంలోని ఇక్కుర్తి గ్రామ సర్పంచ్ గా ఇక్కుర్తి యంపరాల వెంకటేశ్వర్లు నూతన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు నాగార్జున యాదవ్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి శుక్రవారం సాయంత్రం అట్టహాసంగా జరిగింది. యంపరాల వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కుర్తి గ్రామంలో సంక్షేమాభివృద్ధికి రూ.21.33 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమానికి రూ.16.50 కోట్లు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఇంత పెద్దమొత్తంలో సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. 2019 నాటికి గ్రామంలో 364 మందికి మాత్రమే పెన్షన్లు వచ్చేవని.. కానీ తాము అధికారం చేపట్టిన తర్వాత 513 మందికి పెన్షన్లు ఇస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమ లక్ష్యంగా జగనన్న పాలన సాగుతోందన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. గ్రామంలో సీ.సీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించామన్నారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, పేదలకు మంచి చేసే తమకు ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ప్రజల మద్దతు ఉంటే భవిష్యత్తులో మరింత మంచి చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇక్కుర్తి గ్రామ వైఎస్సార్ సీపీ అడ్డా గా మార్చామని, ఇదే ఒరవడి కొనసాగిస్తామన్నారు. ఇక్కుర్తి గ్రామ గడ్డ 2024 ఎన్నికల్లోనూ కొంతారు అడ్డాగా మారి ఫ్యాన్ గాలి వీస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులు, ప్రముఖులు నాగార్జున యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ, వైస్-ఎంపీపీ, మండల కన్వీనర్, ఎంపిటిసిలు సర్పంచులు, ఉప-సర్పంచులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్ లు, సచివాలయ గృహసారథులు, సోషల్ మీడియా కన్వీనర్ లు, జగనన్న అభిమానులు మరియు వివిధ హెూదాలలో ఉన్న నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెల కట్టలేనివి

### వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్ వారి దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకం



చీరాల, అక్టోబర్ 21, ప్రజాపాలన : పోలీస్ అమరవీరుల త్యాగాలు వెల కట్టలేనివని, వారి దేశభక్తి నేటి యువత కు స్ఫూర్తి దాయకమని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, ఆ మహనీయులను గుర్తు చేసుకుంటూ, బాపట్ల పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో, ఏర్పాటుచేసిన అమర వీరుల సంస్మరణ కార్యక్రమానికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరా ల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ హాజరయ్యారు.రాజకీయ అతిరథ మహారధులు, జిల్లా అధికారులతో కలిసి, అమర వీరుల స్మారక స్తూపానికి నివాళులర్పించారు.అమరవీరుల కుటుంబాల త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎమ్మెల్సీ పోతుల సునీత, బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, బాపట్ల జిల్లాకలెక్టర్ పి.రంజిత్ భాషా, జాయింట్ కలెక్టర్ చామ కూరి శ్రీధర్, బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, అమరవీరుల కుటుంబాల సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అవతారంలో రాజశ్యామల

విశాఖపట్నం :విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. రాజశ్యామల అమ్మవారు ఏడవ రోజు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. శంఖు చక్రాలను చేతపట్టిన అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు అమ్మవారి అలంకరణకు హారతులిచ్చి పూజలు చేసారు. శరన్నవరాత్రి సందర్భంగా లోక కళ్యాణార్థం చేపట్టిన రాజశ్యామల యాగం కొనసాగుతోంది.

## యువతలో దేశ భక్తి ని పెంపొందిస్తున్న నెహ్రూ

బద్వేలు : రాచపూడి నాగభూషణం డిగ్రీ కాలేజ్ జరిగిన నా మట్టి నా దేశం కార్యక్రమంముఖ్య అతిథులు. ఆర్డీవో ఎ.వెంకట రమణలెఫ్టినెంట్ కర్నల్. వినయ్ చంద్రన్బద్వేలునా దేశం నా మట్టి అద్భుతమైన కార్యక్రమం అని ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి ఆకుల. వెంకటరమణ అన్నారు. భారత ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ,నెహ్రూ యువ కేంద్ర,హెచ్.ఎ.ఆర్.డి.ఎస్. సంస్థ ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలో నా దేశం నా మట్టి కార్యక్రమం బద్వేలు నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులు, యువత జాతీయ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ బారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని రూపొందించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మనమందరం ధన్యవాదాలు తెలిపాలని అన్నారు. భారతదేశ చరిత్ర ,సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో ఘనమైనవి అని చెప్పారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి సేకరించిన మట్టిని ఢిల్లీలోని అమృత్వాటిక స్మృతి వనం ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈనెల 31వ తేదీన ఈ కార్యక్రమం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తారని చెప్పారు. ప్రతి మండలం నుండి ఒకరు ఢిల్లీకి వెళతారని,కడప నుంచి కూడా వెళతారని తెలిపారు.ఎన్సిసి కమాండెంట్ ఆఫీసర్ వినయ్ రామచంద్ర మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ సర్వస్వాన్ని త్యాగం చేశారని వారందరిని స్మరించుకోవాలని సూచించారు.మాజీ సైనికులు శ్రీనివాసులు, పెంచలయ్య లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఎంపీడీవో నూర్జహాన్, నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, హెచ్.ఏ.ఆర్. డి.ఎస్ సొసైటీ అధ్యక్షులు ఎర్రంపల్లి రవి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విశ్వరూప మహాసభ - చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి: ఎమ్మార్పీఎస్



పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి.)చలో హైదరాబాద్ విశ్వరూపం మహాసభను జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఉప్పలపాడు గ్రామంలో మాదిగ విద్యార్థుల నాయకత్వంలో కరపత్ర ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి చిరుగురి నాగరాజు మాదిగలిమాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును రాబోవు శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో నే ప్రవేశపెట్టాలని...దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.మహాజన నేత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అదిలాబాద్ జిల్లా నుండి రథయాత్ర సమయం తక్కువ ఉన్నందువల్ల జాతిని ఏకం చెయ్యుటకు రథయాత్ర ప్రారంభించటం జరిగిందని తెలిపారు.నవంబర్ 7 న జరగబోవు విశ్వరూప మహాసభను విజయవంతం చెయ్యాలని చేస్తున్న ఈ రథయాత్రకు సంఘీభావంగా...అలాగే నవంబర్ 7న జరుగు...చలో హైదరాబాద్ మాదిగ విశ్వరూప మహాసభ ను లక్షలాది మందితో విజయవంతం చేయాలని చిరుగురి నాగరాజు మాదిగ కోరారు .ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ పెద్దలు మాదిగ విద్యార్థులు అరివేణి నాగేంద్రబాబు మాదిగ బోదాల విజయ్ మాదిగ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గ్రీన్ అవెన్యూ కన్స్ట్రక్షన్స్ బ్రోచర్ను విడుదల చేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దంపతులు



జగ్గయ్యపేట అక్టోబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణ పరిధిలో ఆర్టీసీ కాలనీ నందు ఏర్పాటుచేసిన గ్రీన్ అవెన్యూ కన్స్ట్రక్షన్ బ్రోచర్ ను ప్రభుత్వ విప్ సామినే ని ఉదయభాను దంపతులువిడుదల చేశారు ఈ వెంచర్ వేసిన వైసిపి నాయకులు ఊట్ల నాగేశ్వరావు దంపతులను అభినందించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఆర్డిఏ పరిధిలో గ్రీన్ అవెన్యూ వూట్ల కన్స్ట్రక్షన్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీ య మన్నారు.అంతేకాకుండా సి ఆర్ డి ఏ అనుమతితో ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు ఎంతగా నో మేలు జరుగుతుందన్నారు.బ్యాంకు లోన్స్ కూడా వెంటనే మంజూరు అవుతాయి అని తెలిపారు. పట్ట ణంలో అన్ని అనుమతు లతో విశేషమైన సౌకర్యాల తో ఇలాంటి వెంచర్ను ఏర్పాటు చేయడం సంతోష దా యకమన్నారు.ఈ సందర్భంగా విమలభాను మాట్లా డుతూ వియోగదారులకు విశాలమైన రోడ్లు,డ్రింకింగ్ వాటర్ తదితర సౌకర్యాలతో ఉన్న ఈ ప్లాట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.అందుకే తాము కూడా ఇక్కడ రెండు ప్లాట్లు తీసుకోవడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పూ సల పుల్లారావు, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కా పుడి గాంధీ,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బ త్తుల రామారావు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, జంగాల వాసు,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నారెడ్ల కిషోర్ తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరు వృద్ధులకు అత్యంత అరుదైన గుండె ఆపరేషన్ నిర్వహించి పునర్జన్మ ఇచ్చిన శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి.): ఇద్దరు వృద్ధులకు అత్యంత అరుదైన గుండె ఆపరేషన్ నిర్వహించి వారి ఇద్దరికీ పునర్జన్మ ఇచ్చిన శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. గుండె రక్తనాళాల సమస్యతో బాధపడుతున్న 80 సంవత్సరాలు మరియు 90 సంవత్సరాలు వృద్ధులకి ప్రాణం పోసిన శ్రీ దత్త హాస్పిటల్ కార్డియాలజీ వైద్య బృందం.పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అరుదైన రెండు ఆపరేషన్లు నిర్వహించారు. పెద్ద పెద్ద నగరాలలో అత్యధిక వయసు గల వారికి ఆపరేషన్ చేయాలంటే భయపడే తరుణంలో డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్, డాక్టర్ మారుతి వరప్రసాద్, డాక్టర్ వేణుగోపాల్ , డాక్టర్ జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో బైపాస్ ఆపరేషన్ నిర్వహించారు .ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ మాట్లాడుతూ ఇద్దరు వృద్ధులకు ఆపరేషన్ విజయవంతం చేయడం జరిగిందని మొదటి వ్యక్తి విప్పర్ల రెడ్డిపాలెం గ్రామానికి చెందిన రాగి సామేలని అతనికి 80 సంవత్సరాలు ఉన్నాయని తెలిపారు. అతనికి చాతి నొప్పి రావడంతో శ్రీ దత్త హాస్పిటల్ తీసుకురావడం జరిగింది గుండెలో మూడు రక్త నాళాల తో పాటుగా ఎల్ఎంసిఏ రక్తనాళానికి ఎడమవైపు ప్రధాన ధమని తో పాటు పూడికలు ఉన్నవి అని నిర్ధారించి బైపాస్ సర్జరీ చేయడం జరిగిందని తెలిపారు ఆపరేషన్ విజయవంతమైందని తెలిపారు. మరో వ్యక్తి నరసరావుపేటకు చెందిన సత్యనారాయణ 90 సంవత్సరాలు రెండు సంవత్సరాల క్రితం స్టంట్ విజయవంతంగా నిర్వహించి ఇప్పటికీ ఆ వృద్ధులు మన హాస్పటల్ కి వస్తున్నారని తెలిపారు ఇలాంటి అరుదైన మరియు కష్టతరమైన ఆపరేషన్ శ్రీ దత్త హాస్పిటల్ లో జరగటం సర్వసాధారణమని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో డాక్టర్ మణికంఠ సురేష్ డాక్టర్ పి మహేశ్వరావు డాక్టర్ మృదుల తేజస్వి డాక్టర్ హిమజ మరియు స్టాఫ్ పాల్గొన్నారు

## 474 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్.



జగ్గయ్యపేట అక్టోబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో గత 474 రోజులుగా మాజీ ఎమ్మెల్యే తెలుగు దేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో పేదవారికి ఆహారాన్ని అందించే గొప్ప ఉద్దేశంతో ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ ను కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలోని భా గంగా శనివారం రోజు కూడా అన్నా క్యాంటీన్ ని కొ నసాగించి పలువురికి అన్నదానాన్ని గావించారు శని వారం రోజుటిడిపి జాతీయ కోశాధికారి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తా తయ్య వితరణతో అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, సంకా శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కేళి నాగేశ్వరరావు ,దేవు లపల్లి రామస్వామి, షేక్ షరీఫ్,షేక్ అక్బర్,ఈమని నా గేశ్వరరావు (చిట్టి),నరెడ్ల జయ రెడ్డి, గంజనబోయిన శ్రీను,సూరా సతీష్, కుంటిగోర్ల లక్ష్మణరావు,షేక్ నా గుల్ మీరా, షేక్ రహీమ్,కుంభ కోటి,వేట వెంకయ్య ,మరియు ఎస్.ఎల్టి.స్టాప్ పాల్గొన్నారు

## ఇంటింటికీ జనసేన పార్టీ కరపత్రాలు పంచుతున్న జన సైనికులు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు:తూర్పు గోదావరి జిల్లా లో ఈరోజు కొవ్వూరు మండల అధ్యక్షుడు సుంకర సత్తిబాబు కొవ్వూరు మండలంలోని కాపవరం ,ధర్మవరం ,సావరం ,పెనకనమెట్ట మరియు దొమ్మేరు గ్రామాలలో పర్యటించి జనసేన పార్టీ సింబల్ అయినటువంటి జనసేన గ్లాసు లు పవన్ కళ్యాణ్ మనోగతం పుస్తకాలు పాంప్లెట్లు పంచిపెట్టడం జరిగింది,సుంకర సత్తిబాబు మాట్లాడుతూ కొద్ది నెలల వ్యవధి లోనే ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ఎన్నికలు రాబోతున్నాయి,కావున నీతి నిజాయితీ కి మారు పేరు గల మన జనసేన అధ్యక్షులైన పవన్ కళ్యాణ్ గారిని గెలిపించి రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచవలసినది గా కోరుచున్నాను. అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల ప్రధాన కార్యదర్శి పెరుగు శివ, ధర్మవరం గ్రామ అధ్యక్షులు కడిమి శీను బాబు మరియు జిల్లా సంయుక్త కార్యదర్శి జక్కల శీను తదితర జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలమల రామచంద్రరావు, జననిల మృతి కలచి వేస్తుంది: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



కంచికచర్ల అక్టోబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి మండ లపరిధిలో ఆత్కూరు గ్రామవాస్తవ్యులు హైదరాబాద్ రైల్వే స్టేషన్లో రైలు ఎక్కబోయి ప్రమాదం సంభవించి ఓకే కుటుంబానికి చెందిన తండ్రి,కూతురు చలమల రామచంద్రరావు, చలమల జననిల మృతిచెందారు వారి మృతుపట్ల మా జీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారి మృతదే హాలను స్థాని క సర్పంచ్ ఎంపీటీసీ తెదేపా నేతలతో కలసి వారి పా ర్థివ దేహాలను సందర్శించి పూలమా లవేసి నివాళులు అర్పించారువారి కుటుంబ సభ్యుల కు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉచిత బ్రాహ్మణ పరిణయ వేదిక ప్రారంభం



పల్నాడు జిల్లా .చిలకలూరిపేట. అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలో శనివారం సరయు బ్రాహ్మణ పరిణయ వేదికను ప్రారంభించారు .వైబీవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వేదిక ప్రారంభ కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన బ్రాహ్మణ ప్రముఖులు హాజరైనారు. ఎటువంటి రుసుములు, ఫీజులు లేకుండా ఉచిత సేవలను అందించనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎవరైనా ఈ వేదిక వద్దకు వచ్చి తమ వివరాలను ఉచితం గా పొందుపరచుకోవచ్చునని, అలాగే రాష్ట్ర నలుమూలలకు చెందిన వధూవరుల వివరాలను ఈ వేదిక వద్ద ఉచితంగా పొందవచ్చునని తెలిపారు.హాజరయిన సభ్యులు వేదిక పరిపాలక కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా వైవి రమేష్ బాబు, అధ్యక్ష కార్యదర్శులుగా వైబివి శ్రీనివాసరావు, చందవరం నరేంద్ర శర్మ ,సహాయ కార్యదర్శిగా వంకాయలపాటి ప్రేమ కుమార్, మహిళా ప్రతినిధిగా బృందావనం లతా రాణి ,సభ్యులుగా ఇరువురిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. విశ్రాంత తహశీల్దార్ యడ్లపాటి బాలసుబ్రమణ్యం ,పలు బ్రాహ్మణ సంఘాలకు చెందిన ఏకా మారుతి రామ శర్మ, పోలూరి రామచంద్రమౌళి, మైదఓలు శివరామకృష్ణ, పావులూరి శేషగిరిరావు,ఎల్ ఐ సీ కె వీ లక్ష్మీనారాయణ, పెళ్లూరి పవన్ కుమార్, తదితరులు హాజరైనారు..

# జగనే కావాలి... సంక్షేమాభివృద్ధి కొనసాగాలి

## రాష్ట్రంలో వైయస్సార్ సిపి బలోపేతానికి వినూత్న కార్యక్రమం
## "ఏపీకి జగనే ఎందుకు కావాలి" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబటి



సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: మరో కొద్ది నెలల్లో ఎన్నికలు జరగబోతుండగా వైఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పరిపూర్ణంగా బలోపేతం చేసుకొని , ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ.. సంక్షేమ ఫలాలు కొనసాగాలి అంటే ఆంధ్రప్రదేశ్ కి జగనే కావాలని ధైర్యంగా చెప్పగలిగే పాయిలో మనం ఉండాలని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో నియోజవర్గ స్థాయి సచివాలయ కన్వీనర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో జరిగిన "వై ఏ పీ నీడ్స్ జగన్" (ఏపీకి జగన్ ఎందుకు కావాలి) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ రానున్న ఆరు నెలలు చాలా కీలక మన్నారు. సంస్థాగతంగా భాలోపేతం చేసేందుకు ఈనెల ద్వితీయార్ధములో వినూత్న కార్యక్రమం యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టనున్నారని వివరించారు. మండల స్థాయి నాయకులంతా ఒక గ్రామంలో బస చేయటం, రెండో రోజు ఉదయమే పార్టీ జెండాలను ఘనంగా ఆవిష్కరించుకోవడం, అనంతరం ఇంటింటికి తిరిగి సంక్షేమ అభివృద్ధిని వివరించడం, లోపాలను సవరించుకోవడం కోసం ప్రణాళిక సిద్ధ మవుతుందన్నారు. అందు కోసం ప్రతి కార్యకర్త నాయకుడు ప్రజాప్రతిని సిద్ధం కావాలన్నారు. లిముఖ్యంగా రానున్న కొద్ది రోజుల్లో వై నాట్ 175,, వై ఏపీ నీడ్స్ జగన్, సామాజిక న్యాయ బస్సు యాత్ర కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉంటామని ఆయన వివరించారు. వైఎన్ఆర్సిపి కి బలమైన వ్యవస్థ ఉందన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు , జెసిఎస్ ఇన్చార్జీలు, మండల నాయకులు , ప్రజా ప్రతినిధులు, ఇలా ఏ రాజకీయ పార్టీకి లేనంత సమగ్ర వ్యవస్థ మనకు ఉందని దీని సద్వినియోగం చేసుకుందామన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ ఇన్చార్జులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేదల చెంతకే వైద్యం..

## రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు



కందులవారిపాలెం ( సత్తెనపల్లి )ప్రజాపాలన : ప్రతి పౌరుని సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజల చెందకె స్పెషలిస్ట్ ( ప్రత్యేక) వైద్యుల సేవలు అందిస్తున్నామని రాష్ట్ర జలవనరు శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం సత్తెనపల్లి మండలంలోని కందులవారిపాలెంలో జరిగిన జగనన్న వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి అనంతర ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలామందికి తమ శరీరంలో ఏ ఏ రోగాలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రోగాలు బయటపడతాయని బీపీ , షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వంశపారంపర్యవ్యాధులు ఈ కోపకు చెందినవన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్య సిబ్బంది వాలంటీర్లు నేరుగా వచ్చి రక్త పరీక్ష నిర్వహించడం ద్వారా వారికి ఏ రకాల జబ్బులు ఉన్నాయో తెలుసుకొని వెంటనే వారికి చికిత్సను ప్రారంభించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష దోహద పడుతుందన్నారు. వైయన్ రాజశేఖర్ రెడ్డి ఆయన హయాంలో 108, ఆరోగ్యశ్రీని ప్రవేశ పెడితే ఆయన తనయుడు యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంతకుమించి నాలుగు అడుగులు వేసి వైద్యాన్ని గడప వద్దకే చేర్చారన్నారు. ప్రతి గ్రామములో వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం, వైద్య సిబ్బంది నియామకం, ఇంటింటికి వైద్యని సేవల కార్యక్రమం ప్రారంభం తో పాటు ఇప్పుడు స్పెషలిస్ట్ వైద్యులనే గడపవద్దకే చేర్చేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అప్రతిహతంగా సాగుతుందన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్లో సమగ్ర ఆరోగ్య రక్షణ కార్యక్రమం చేపట్టారని వివరించారు. ఈ అవకాశాన్ని వృద్ధులు, వికలాంగులు, పేద వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రతి . పూర్వ శాసనస భ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం నుండి మీకు మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని ధైర్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతూ ఉంటే ప్రతిపక్షాలు మాత్రం విష ప్రచారం చేస్తున్నాయని.. రాష్ట్రం అధోగతి పాలవుతుందని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఎందుకు అధోగతి పాలయిందో, జరిగిన ఇబ్బందేంటో వాళ్ళు చెప్పలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. అలాంటి దుర్మార్గపు మాటలు నమ్మొద్దని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఈ ప్రభుత్వంలో మేలు జరుగుతోందని ఆయన వివరించారు. ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం చారిత్రాత్మక మన్నారు. కార్యక్రమంలో మండల వైయస్ ఆర్సీపీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రైతు సలహా మండలి సభ్యులు కళ్ల విజయభాస్కర్ రెడ్డి, పక్కాల సూరిబాబు ,పీహెచ్ సి డాక్టర్ కవిత, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అదే సీఎం జగనన్న సంకల్పం..

## నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట మండలంలోని లింగంగుంట్ల గ్రామ సచివాలయం వద్ద లిజగనన్న ఆరోగ్య సురక్షలి కార్యక్రమాన్ని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వైద్య సిబ్బంది కలిసి ప్రారంభించారు.జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రదాతగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిలుస్తారని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి అన్నారు. స్థానిక లింగంగుంట్ల సచివాలయం- 2లో శనివారం ప్రజలకు జగనన్న వైద్య సురక్షా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా చూడాలన్నదే సీఎం జగనన్న సంకల్పమన్నారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యసౌకర్యాలతో ఈ శిబిరాలు జరుగుతున్నాయన్నారు. హిమోగ్లోబిన్, బీపీ, మధుమేహం తదితర దీర్ఘకాల వ్యాధులను ఇక్కడ పరీక్షించి తగు వైద్యం, ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు పేద ప్రజలకు క్రమం తప్పకుండా చెకప్‌లు చేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య శ్రీ లో కవర్ కాకుండా గతంలో చికిత్సలు చేయించుకున్న పాత రోగుల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య పరంగా, చికిత్సల పరంగా, చెకప్‌ల పరంగా, మందుల పరంగా ఎవరికి ఏ అవసరాలు ఉన్నా వారికి అవి తీర్చే దిశగా ఈ ఆరోగ్య సురక్ష క్యాంపులు పనిచేయాలన్నారు. దీని కోసం ప్రతి సచివాలయం వారీగా ఇలా ఎవరెవరు ఉన్నారనేది వివరాలు తీసుకోవాలని దీనికి అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే సమకూరుస్తుందన్నారు. విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లతో దీన్ని అనుసంధానం చేయాలని అన్నారు. నాణ్యమైన మందులు, పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్యపరీక్షలు కూడా చేస్తున్నట్లు తెలిపారు..జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పోరేట్ వైద్యం అందుతోందని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పాత పేషెంట్ల విషయంలో వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చికిత్స అనంతరం వీరు వాడాల్సిన మందులు ఎంత ఖరీదైనా సరే వారికి అందించాల్సిన బాధ్యత ఉందని చందన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ, వైస్-ఎంపీపీ, మండల కన్వీనర్, ఎంపిటిసిలు సర్పంచులు, ఉప సర్పంచులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాటి వీర్లఅంకళమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కుటుంబసభ్యులు



కారంపూడి... అక్టోబర్21...ప్రజాపాలన... ప్రతినిధి.. :దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా కారంపూడిలోని పల్నాటి వీర్ల అంకాళమ్మ తల్లికి మాచర్ల ఎమ్మెల్యే పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటి చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కుటుంబసభ్యులు, నరసరావుపేటకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గజ్జల. సుధీర్ భార్గవ్ రెడ్డి కుటుంబసభ్యులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పల్నాడు ప్రాంతంలో కారంపూడి అంకాళమ్మ అమ్మవారు పల్నాటి ఆరాధ్యదైవంగా చరిత్ర ప్రసిద్ధి చెందారు. ఈ నేపథ్యంలోనే పల్నాడు ప్రాంతం సుఖశాంతులతో ఉండాలని అమ్మవారి దీవెనలు పొందెందుకే గత కొన్ని సంవత్సరాలనుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ముందుగా కారంపూడి చేరుకున్న ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కుటుంబసభ్యులను ప్రముఖ వైద్యులు డాక్టర్ గజ్జల. సుధీర్ భార్గవ్ రెడ్డి కుటుంబసభ్యులను దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభంతో మేళాతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఇరువురు కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి శ్రీ విరాంజనేయ, షిరిడీసాయిబాబా, గంగా పార్వతి సమేత సూర్యేశ్వర స్వామి దేవాలయం, లక్ష్మి చెన్నైకేశవ స్వామి దేవాలయం, శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి దేవాలయాలలో ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు పాతూరి. రామిరెడ్డి, జడ్పీటీసీ షఫీ, బొమ్మిన. సావిత్రి అల్లయ్య, కోమెర. పిచ్చయ్య, చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, సొసైటీ చైర్మన్ కొమ్మిరెడ్డి. నల్లగురువారెడ్డి, కొమ్ము. చంద్రశేఖర్, కాలే. రాంబాబు, అల్లు. వెంకటేశ్వరరెడ్డి, ఒప్పిచర్ల రాజు, కారాలపాటి. సుబ్బరావు, చీతిరాల. రామకోటేశ్వరరావు గుండా. శ్రీను, సురే. సుబ్రహ్మణ్యం, అతుకూరి. గోపి, ఉన్నం. గిరి, పంగుళూరి. రామకృష్ణయ్య, మిరియాల ఉపసర్పంచ్ దారెడ్డి. ప్రభాకర్ రెడ్డి, బత్తుల. భైరగి, అంతరగడ్డ. ఏసోబు, చెన్నకేశవ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా. ప్రసాద్, చింతల. శ్రీనివాసరావు, జొన్నలగడ్డ. శ్రీను, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వినర్ జక్కిరెడ్డి. నాగిరెడ్డి, ఎంపీటీసీ వేముల. లింగయ్య, పంచాయతీ కార్యదర్శి కాసిన్యనాయక్, సురే. కృష్ణ, కాకుమాను. శివ, ఒప్పిచర్ల సర్పంచ్ రమాదేని. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2వ తేదిన జరుగు బహుజన గర్జన కరపత్రాల ను విడుదల చేసిన బియస్‌పి నాయకులు



ఏమ్మిగనురు ప్రజాపాలన ప్రతినిధి :బహుజనులారా ఎమ్మిగనూరు మున్సిపల్ గ్రౌండ్ నందు 02 - 11 - 2023 న జరుగు బహుజన గర్జన సభను జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్జే మల్లికల్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ ,మరియు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గిరిపోగు జయరాజు భారతీయ బహుజనులైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలకు %ళి% బిసి , యసి , ఎస్టీ , మైనారిటీ ప్రజలకు %రి% కు పిలుపునిస్తూ.... బహుజన గర్జన సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశము లో జిల్లా ఉపాధ్యక్షులు సామెల్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న , ఎమ్మిగనూరు అసెంబ్లీ అధ్యక్షులు ఆరె కంటి నాగరాజు , ఎమ్మిగనూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు గర్జి ప్రసాద్ , బి,వి,యఫ్ కన్వీనర్ చంద్ర గారు , ఎమ్మిగనూరు నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారు ఈరేష్ , గోనెగండ్ల మండల ఇన్చార్జి వీరపోగు లక్ష్మన్న , ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు రాజు ,

## దేవీ నవరాత్రుల సందర్భంగా బతుకమ్మ సంబరాలు



కారంపూడి...అక్టోబర్21.. ప్రజా పాలన...ప్రతినిధిపట్టణంలోని తోట బజార్ పోలేరమ్మ గుడి ప్రక్క వీధి గత 30 సంవత్సరాలు నుండి దేవీ నవరాత్రులు సందర్భంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి ప్రతిరోజు వివిధ అలంకరణలతో బతుకమ్మను తీర్చిదిద్దుతున్నారు అలంకరణ చూడటానికి విశేషంగా ప్రజలను ఆకట్టుకున్నాయి ప్రతిరోజు పాటల పాడుతూ ఆటలాడుతూ కోలాటం వేస్తూ బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి.): మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు.ప్రజాస్వామ్యం కల్పించిన హక్కుల్ని కూడా జగన్ రెడ్డి హరిస్తున్నాడు అన్నారు.జగన్ రెడ్డి అరాచకాలను ఎప్పటికప్పుడు ఎదుర్కొంటూ ముందుకు కదలాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు.రాష్ట్రంలో జగన్ రెడ్డి గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నాడని,టీడీపీ గెలుపును అడ్డుకోవడం జగన్ రెడ్డి కాదు కదా రాజా రెడ్డి వచ్చినా అడ్డుకోవడం సాధ్యం కాదు అని డా.చదలవాడ ఛాలెంజ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,రాష్ట్ర నాయకులు కడియం కోటి సుబ్బారావు,మన్నన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వివక్ష లంచాలకు తావులేనిదే జగన్ పరిపాలన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు అక్టోబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మం డల పరిధిలోని తోట రావులపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక ఎమ్మె ల్యే జగన్ మోహన్ రావు పాల్గొన్నారు ఈ కార్యక్ర మంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజల కు వివరణ ఇచ్చారు ఇంకా ఎవరికైనా అర్హులై అన్నని పక్షంలో తెలియజేయవలసిందిగా ప్రజలను ఉద్దేశించి కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఒ క్కరికి మంచి చేయాలనే తలంపుతోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నా రు వి వక్ష, లంచాలకు తావు లేకుండా పారదర్శక పాలన అందిస్తున్నారన్నారుగాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసి.దేశానికే ఆదర్శంగా వైయ స్ పరిపాలన నిలిచిందన్నారుఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి పార్టీ నాయకులు కొమ్మినేని మౌళేశ్వరరావు స్థా నిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పా ల్గొన్నారు

# సినిమా స్పాట్

## 15 మిలియన్ వ్యూస్ తో "ఫ్యామిలీ స్టార్" గ్లింప్స్




యంగ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ పరశురామ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఫ్యామిలీ స్టార్. ఈ చిత్రం టైటిల్ ను రివీల్ చేస్తూ, మేకర్స్ గ్లింప్స్ వీడియో ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ వీడియో కి ఆడియెన్స్ నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకూ కూడా ఈ వీడియో 15 మిలియన్స్ కి పైగా వ్యూస్ ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం యూట్యూబ్ కో ట్రెండ్ అవుతోంది. గీతా గోవిందం చిత్రం తరువాత విజయ్, పరశురామ్ కాంబినేషన్ లో వస్తున్న చిత్రం కావడంతో సినిమా పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం లో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నారు.

## క్రిష్ 4పై లీకులిచ్చిన 'సాహెూ' శ్రద్ధ!



గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ నటించిన 'కోయి...మిల్ గయా' 23 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రం థియేటర్లలో తిరిగి విడుదల కావడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేవ్. వారంతా నోస్టాల్జిక్ ట్రిప్‌లో ఉన్నారు. హృతిక్ తన తండ్రి రాకేష్ రోషన్‌తో కలిసి ఇంటర్వ్యూలలో తన జ్ఞాపకాలను పంచుకున్నారు. అంతేకాదు గతంలో తండ్రి కొడుకులు ఇరువురు పలు సందర్భాల్లో క్రిష్ 4 గురించి ప్రస్థావించారు. ఇప్పుడు మరోసారి క్రిష్ 4 లాంచ్ డేట్ కోసం అభిమానులు ఆసక్తికరంగా వేచి చూస్తున్నారు. అయితే తండ్రీకొడుకుల ద్వయం నుండి దీని గురించి పెద్దగా అప్‌డేట్ రాలేదు! అయితే క్రిష్ ఫ్రాంచైజీ అభిమానులకు ఇంతలోనే శుభవార్త అందింది. అందాల కథానాయిక శ్రద్ధా కపూర్ కొన్ని క్రిప్టిక్ సెల్ఫీలను షేర్ చేసింది. ఈ ఫోటోలు రిలీజ్ చేయడమేగాక.."జాదూ లాంటి ధూప్ కావాలి" అని రాసింది. శ్రద్ధా పోస్ట్‌పై హృతిక్ రోషన్ వెంటనే వ్యాఖ్యానించాడు. "అతడు వస్తున్నాడు.. అతడితో చెబుతాను" అని వ్యాఖ్యానించాడు. దీనికి శ్రద్ధా ఎంతో ఉద్వేగంతో స్పందిస్తూ "అసలు ??? ఎప్పుడు ఎక్కడ చెప్పాలో చెప్పు" అని అడిగాడు. అభిమానులందరూ ఈ ఇద్దరి నడుమా పరాచికం చూసిన తర్వాత తమ ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయారు. ఒక అభిమాని ఇలా ఊహించాడు. శ్రద్ధాకపూర్ క్యా బాత్ హై మామ్ !! క్రిష్ 4 లో నటిస్తున్నారా? అని అడిగారు.చాలా మంది నెటిజనులు శ్రద్ధా -హృతిక్ జంటగా కలిసి ఒక చిత్రంలో చూడాలనుకుంటున్నామని తెలిపారు. కొందరైతే క్రిష్ 4లోనే ఈ జంటను చూడాలని ఆసక్తిని కనబరిచారు. అసలు క్రిష్ 4లో శ్రద్ధా భాగమేనా అనేది ఊహించలేనిది. ఇప్పటివరకూ ఈ ఫ్రాంచైజీతో శ్రద్ధాకు ఎలాంటి సంబంధం లేదు. ప్రియాంక చోప్రా, కంగన లాంటి మేటి కథానాయికలు క్రిష్ ఫ్రాంచైజీలో నటించారు. ప్రస్తుతానికి హృతిక్ 'ఫైటర్'లో నటిస్తున్నాడు. ఇది జనవరి 2024లో విడుదల కానుంది. హృతిక్ ఇటీవలే తన పరివర్తన్ పోస్ట్‌తో అందరిలో స్ఫూర్తిని నింపాడు.

## డిసెంబర్ టోటల్ లాక్..థియేటర్లు కిటకిట!





దసరా ధమాకా దిగ్విజయంగా పూర్తయింది. 'భగవంత్ కేసరి'..'లియో'..'టైగర్ నాగేశ్వరావు' చిత్రాలతో ఈ దసరా షురూ అయింది. పండగ సీజన్..సెలవులు కాబట్టి ఈ మూడు సినిమాలకు ఎలా లేదన్నా కలెక్షన్ల విషయంలో ఢోకా లేదు. బాలయ్య సినిమా మిగతా రెండింటికంటే మంచి టాక్ దక్కించుకుంది. ఆ లెక్కన అసలైనా దసరా బాలయ్యదనే చెప్పాలి. తెలుగు రాష్ట్రాల పరంగా బాలయ్య దూకుడికి తిరిగుండదు. ఇంకా దసరా సందర్భంగా కొన్ని సినిమాలు రిలీజ్ కానున్నాయి. ఆ సంగతి పక్కనబెడితే తదుపరి వచ్చేది క్రిస్మస్ సీజన్. దీంతో డిసెంబర్ లోనూ భారీగానే సినిమాలు కనిపిస్తున్నాయి. నెల ఆరంభం నుంచి ముగింపు వరకూ ఏదో ఒక సినిమా రిలీజ్ రేసులో కనిపిస్తుంది. నాలుగు శుక్రవారాల్లో భారీ ఎత్తున రిలీజ్ అవుతున్నాయి. టాలీవుడ్ తో పాటుకోలీవుడ్..బాలీవుడ్ అన్ని భాషల్లోనూ పెద్ద ఎత్తున రిలీజ్ లు జరుగుతున్నాయి. డిసెంబర్ 1న 'యానిమల్' రిలీజ్ అవుతుంది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ తెరకెక్కిస్తోన్న సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అవుతుంది. ఇక డిసెంబర్ 7న నేచురల్ స్టార్ నాని నటిస్తోన్న 'హాయ్ నాన్న' రిలీజ్ అవుతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు మంచి హైప్ తీసుకొచ్చాయి. డిసెంబర్ 8న నితిన్ 'ఎక్స్ట్రా' రిలీజ్ అవుతుంది. అదే రోజున వరుణ్ తేజ్ 'ఆపరేషన్ వాలంటైన్'..'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రాలు కూడా రిలీజ్ అవుతున్నాయి. ఆ మరుసటి రోజున 'రౌడీబోయ్స్' ఫేం అశిష్ నటిస్తున్న 'సెల్ఫిష్' రిలీజ్ అవుతుంది. అలాగే డిసెంబర్ 15న ధనుష్ నటిస్తోన్న -కెప్టెన్ మిల్లర్- రిలీజ్ అవుతుంది. ఇక 'సలార్' అదే నెల 22న రిలీజ్ అవుతుంది. అదే రోజున షారుక్ ఖాన్ కూడా డంకీతో బరిలోకి దిగుతున్నాడు. ఇద్దరి మధ్య బాక్సాఫీస్ వద్ద పెద్ద యుద్ధమే జరుగు తుందని అంచనాలున్నాయి. ఇవన్నీ భారీ అంచనాల మధ్య వస్తున్న సినిమాలు. కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ బిజినెస్ పూర్తిచేసుకుని ప్రేక్షకుల తుది తీర్పుకోసం వస్తున్న చిత్రాలు. ఇంకా చాలా సినిమాలు ఆ నెలలోనే రిలీజ్ అవుతున్నాయి. డిసెంబర్ మిస్ అయితే మళ్లీ రిలీజ్ కి రెండు..నెలలు ఆగక తప్పదు. ఎందుకంటే సంక్రాంతి అగ్ర హీరోల సినిమాలన్నీ క్యూలో ఉన్నాయి. థియేటర్లన్నీ వాటికే కేటాయిస్తారు కాబట్టి డిసెంబర్లో చాలా సినిమాలు వచ్చేస్తాయి. దీంతో ఆనెలంతా థియేటర్లన్నీ కోలాహలంగా మారుతాయి.

## చందమామ గ్లామర్ షో కుర్రాళ్ల కోసమా?



చందమామ కాజల్ అగర్వాల్ వరుసగా సీనియర్ హీరోలతోనే ఎక్కువగా సినిమాలు చేస్తుంది. చిరంజీవి..బాలయ్య..కమల్ హాసన్..రజనీకాంత్ అంటూ 60 ప్లస్ హీరోల సరసన ఎక్కువగా కనిపిస్తుంది. సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ కావడంతో కాజల్ మాత్రమే మేకర్స్ ఆప్షన్ కావడంతో ఆమెని ఎంపిక చేస్తున్నారు. ఓరకంగా కాజల్ లక్కీనే. ఫేడౌట్ అయిపోయిందనుకున్న భామ ఇలా సీనియర్లతో యమా బిజీగా ఉంది. కెరీర్ ఆరంభంలో మహేష్..ప్రభాస్..ఎన్టీఆర్ లాంటి హీరోలతో రొమాన్స్ చేసినా ఆ తర్వాత గ్రాప్ పడిపోవ డంతో వాళ్లతో నటించే అవకాశాలు రాలేదు. ఈ క్రమంలో పెళ్లి..పిల్లలు ఇలా జీవితంలో చాలా రకాల మార్పులొచ్చాయి. ఆ మార్పులకు తగ్గట్టే ఇప్పుడు సీనియర్లతో రొమాన్స్ చేస్తుంది. అయితే అమ్మడు నెట్టింట మాత్రం గ్లామర్ ట్రీట్ తగ్గలేదు. ఎప్పటికప్పుడు డిజైనర్ దుస్తుల్లో..అగ్గి రాజేసే అందాలతో ఆకట్టు కునే ప్రయత్నం నిరంతరం జరుగుతూనే ఉంది. అయితే ఇలా ఎలివేషన్లు ఇవ్వడం కేవలం ఇన్ స్టా ఆదాయం కోసం మాత్రమే అనుకుంటే పొరబడినట్లే అన్నది తాజా మాట. టైర్ -2 హీరోలతో ఛాన్సులు దక్కించుకోవడం కోసం అమ్మడిలా అప్పుడప్పుడు ఇన్ స్టాని హీటెక్కిస్తుందని అంటున్నారు. కొత్త కుర్రాళ్లతో అవకాశాలు రావాలన్నా ఫాలోయింగ్ ఉండాలి. అది ఇన్ స్టాతోనే సాధ్యం కాబట్టి వయసు తరగని వన్నెలా సమయం చిక్కినప్పుడల్లా ఇన్ స్టాలో చెక్కుకుంటుందని తెలుస్తోంది. ఇన్ స్టా ఆదాయం కంటే ఒక సినిమాకి సైన్ చేస్తే వచ్చే ఆదాయం మూడింతలు ఉంటుంది. అదే సినిమా హిట్ అయితే మరో రెండు..మూడు సినిమాలకు వరుస పెట్టి చేసే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ఏ నటైనా తనని తాను మౌల్డ్ చేసుకోవడంలో తప్పేముంది. ప్రస్తుతం చందమామ ఆ పనిలోనే బిజీగా ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం ఇండియన్-2..సత్యభామతో పాటు హిందీలోనూ ఓ లేడీ ఓయెంటెడ్ సినిమా చేస్తుంది.

## కింగ్ నాగార్జునకు ఎంతమంది సిస్టర్స్?




లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా కింగ్ నాగార్జున టాలీవుడ్‌లో నటుడిగా, నిర్మాతగా, స్టూడియోస్ అధినేతగా కొనసాగుతున్నారు. ఇండస్ట్రీ నాలుగు పిల్లర్లలో ఒకరిగా నాగ్ పేరు తెచ్చుకున్నారు. తండ్రి అప్పజెప్పిన సువిశాలమైన వ్యాపార సామ్రాజ్యాన్ని విజయవంతంగా విస్తరించిన మేధావిగా నాగార్జునకు పేరుంది. అయితే ఆయనకు అక్కజెల్లెళ్లు ఎంతమంది? అంటే అభిమానులకు కూడా అంతగా తెలియదనే చెప్పాలి. నాగార్జునకు ముగ్గురు చెల్లెళ్లు ఒక సోదరుడు ఉన్నారు. అక్కినేని నాగేశ్వర రావు-అన్నపూర్ణ దంపతులకు అయిదుగురు సంతానం. వెంకట రత్నం, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, నాగ సరోజ. వీరిలో వెంకటరత్నం నిర్మాత వెంకట్ గా సుపరిచితం. అయితే నాగార్జున - నాగ సుశీల సినీ పరిశ్రమలో ఎక్కువ పేరు తెచ్చుకున్నారు కానీ మిగిలిన వారికి చెప్పుకోదగ్గ ఉనికి లేదు. అక్కినేని వెంకట్ నిర్మాతగా కొనసాగారు గనుక అయనకు కొంత గుర్తింపు ఉంది. నాగ సుశీల తనయుడు సుశాంత్ హీరోగా నటించిన పలు సినిమాల్ని నిర్మించారు. అలా ఆమె నిర్మాతగా సుపరిచితులు. అలాగే సుశీల సొంతంగా హైదరాబాద్ లో స్కూల్స్ ని నిర్వహిస్తున్నారు. అయితే మిగిలిన ఇద్దరు సోదరీమణులు ఏం చేస్తున్నారు? అంటే...కొన్నాళ్ల క్రితం ఒక సోదరి సత్యవతి మరణించారు. నటుడు సుమంత్, సుప్రియల తల్లి సత్యవతి. ఇటీవల సినీ రంగానికి దూరమైన నాగ సరోజ కూడా కన్నుమూసారు. ఈమె నాగార్జునకు మూడో పెద్ద చెల్లెలు. వెంకట్ - నాగ సుశీల సినిమా నిర్మాణంలో పాల్గొంటుండగా, సుప్రియ ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. చాలా మంది కుటుంబ సభ్యులకు సినిమా పరిశ్రమలో పాత్రలు ఉన్నాయి, కానీ నాగ సరోజ మొదటి నుండి దూరంగా ఉన్నారు. నాగార్జున సినిమా ఈవెంట్లలో లేదా ఇతర వేడుకల్లో కూడా ఆమె కనిపించలేదు. ప్రముఖ సినీ కుటుంబంలో భాగమైనప్పటికీ నాగ సరోజ నిరాడంబరమైన సాదాసీదా జీవితాన్ని గడిపారు. ఈమధ్యనే సరోజ తన తండ్రి స్వర్గీయ నాగేశ్వర రావు గారి శత జయంతి సందర్భంగా అక్కినేని విగ్రహావిష్కరణ అన్నపూర్ణ స్టూడియోలో జరిగినప్పుడు ఆ సభలో సరోజ కనిపించినట్టుగా చెపుతున్నారు. ఇటీవల నాగ సరోజ అనారోగ్యంతో కన్నుమూశారు. నాగ్ కెరీర్ మ్యాటర్: నాగార్జున తదుపరి చిత్రం 'నా సామి రంగ' అధికారికంగా ప్రకటించారు. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహించనున్నారు. టీజర్ తో సినిమాని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. నాగార్జునను మాస్ పాత్రలో నటించనున్నారు. భారీ అంచనాలున్న ఈ చిత్రాన్ని శ్రీనివాస చిట్టూరి తన శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రసన్న కుమార్ కథ -సంభాషణలు అందిస్తుండగా, అకాడమీ అవార్డు గెలుచుకున్న స్వరకర్త కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నా సామి రంగా 2024లో సంక్రాంతి సందర్భంగా విడుదల కానుంది. మహేష్ బాబు గుంటూరు కారం కూడా వచ్చే ఏడాది జనవరిలో విడుదల కానున్న సంగతి తెలిసిందే.

## చరణ్ డైరెక్టర్స్ హీరో..ఈ మాస్ దర్శకుడు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ వైరల్



గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇప్పుడు దర్శకుడు శంకర్ తో ఓ భారీ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా షూటింగ్ ఇంకా అలా కొనసాగుతూ ఉండగా ఈ చిత్రం కోసం ఎప్పటి నుంచో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే రామ్ చరణ్ తో వర్క్ చేసిన ప్రముఖ దర్శకులు అంతా కూడా తన డెడికేషన్ కోసం చాలాసార్లు ప్రస్తావించిన సందర్భాలు ఉన్నాయి.మరి వారిలో దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి కూడా ఉన్నారు. మరి లేటెస్ట్ గా అయితే టాలీవుడ్ మాస్ దర్శకుడు బోయపాటి శీను చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. బహుశా ఇది ఓల్డ్ స్టేట్మెంట్ కావచ్చు కానీ తను మాట్లాడుతూ రామ్ చరణ్ ఒక కంప్లీట్ డైరెక్టర్స్ హీరో అని డైరెక్టర్ బాబు నాకు ఇది కావాలి అంటే ఎందుకు ఏమిటి అని అడక్కుండా అది చేసి చూపిస్తాడు అని తెలిపారు. అలాగే వినయ విధేయ రామ కోసం నాకు ఇలా బాడీ ప్రిపేర్ చేసి కావాలి బాబు అని ఒకటి చూపిస్తే దానికి 5 నెలలు పడుతుంది అని అన్నాడు కానీ నేను లేదు బాబు షూట్ టైం కి కావాలి అని అంటే జస్ట్ నెలన్నర రెండు నెలల్లో చేసి చూపించాడు అని బోయపాటి తెలిపారు. దీనితో చరణ్ పై ఈ స్టేట్మెంట్ మంచి వైరల్ గా మారింది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.